


# విజయభాను

విశాఖపట్నం, శనివారం 22-02-2020 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 143 పేజీలు : 8 వెల : 1 రూపాయి




## సాగరతీరంలో
# మహా శివ ఘోష

- యంపీ సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో మహాలింగార్చన
- కుంభాభిషేకాన్ని ప్రారంభించిన శ్రీ శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి
- ఉత్తరాధికారి స్వామి స్వాత్మానందేంద్ర సరస్వతి



విశాఖపట్నం: ఆర్కే బీచ్‌లో రాజ్యసభ సభ్యుడు టి.సుబ్బరామిరెడ్డి అధ్వర్యంలో మహా కుంభాభిషేకం నిర్వహించారు. కోటి శివలింగాలకు అభిషేకాలు చేపట్టారు.

శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి, ఉత్తరాదికారి స్వామి స్వాత్మానందేంద్ర సరస్వతి మహా కుంభాభిషేకాన్ని ప్రారంభించారు. డిప్యూటీ సీఎం నారాయణ స్వామితో పాటు చిత్తూర్ ఎంపీ రెడ్డప్ప, సినీ నటులు వాణిశ్రీ, శారద, కవిత, మురళీమోహన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఖేలో ఇండియా

**యూనివర్సిటీ గేమ్స్ ప్రకటించనున్న ప్రధాని**

**క్రీడా సంస్కృతిని అట్టడుగు స్థాయి నుండి పునరుద్ధరించాలి**

**భారతదేశం ఘనమైన క్రీడల దేశం .. ప్రధాని నరేంద్ర మోదీ**



న్యూఢిల్లీః దేశంలో మొట్టమొదటిసారిగా ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్ 2020వ సంవత్సరం ఫిబ్రవరి 22వ తేదీన భువనేశ్వర్‌లో జరుగనుండగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆ ఆటల యొక్క ప్రారంభ కార్యక్రమంలో ప్రసంగించనున్నారు. వీడియో కాన్ఫరెన్స్ మాధ్యమం ద్వారా ఈ ఆటలను మోదీ ప్రారంభిస్తారు. ఒడిశా రాష్ట్ర ప్రభుత్వంతో కలసి భారత ప్రభుత్వం ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్‌ను ప్రారంభించనుంది. ఖేలో ఇండియా ప్రోగ్రాము ప్రధాన మంత్రి ఆలోచనలలో నుండి జనించింది. భారతదేశంలో ఆడేటటువంటి అన్ని ఆటలకు సంబంధించి ఒక బలమైన ఫ్రేమ్ వర్క్‌ను నిర్మించడం ద్వారా క్రీడా సంస్కృతిని అట్టడుగు స్థాయి నుండి పునరుద్ధరించడం కోసం మరియు భారతదేశాన్ని ఒక ఘనమైనటువంటి క్రీడల దేశం గా ప్రతిష్టించడం కోసం దీనిని ప్రవేశపెట్టడమైంది. ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్‌ను భువనేశ్వర్‌లో 2020వ తరువాయి 2లో..

# పీసీసీ ఆఫీస్ బేరర్స్ ఖరారు



న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) ఆఫీస్ బేరర్స్, డీసీసీ అధ్యక్షులను ఏఐసీసీ శుక్రవారం ప్రకటించింది. 11 మంది ఉపాధ్యక్షులు, 18 మంది ప్రధాన కార్యదర్శుల పేర్లను ఖరారు చేసింది. 29 మందితో కోఆర్డినేషన్ కమిటీ, 12 మందితో రాజకీయ వ్యవహారాల కమిటీని ఏర్పాటు చేసింది. 18 మందిని డీసీసీ అధ్యక్షులుగా నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డికి రాజకీయ వ్యవహారాలు, సమన్వయ కమిటీల్లో స్థానం కల్పించారు. రాజకీయ వ్యవహారాల కమిటీకి చైర్మన్‌గా పీసీసీ అధ్యక్షుడు సాకే శైలజానాథ్ వ్యవహరిస్తారు. సమన్వయ కమిటీకి ఊమెన్ చాందీ చైర్మన్‌గా ఉంటారు. తరువాయి 2లో..

# కమల్ హాసన్, శంకర్‌లకు పోలీసు నోటీసులు



చెన్నైః విలక్షణ నటుడు కమల్ హాసన్, దర్శకుడు శంకర్‌లకు చెన్నై పోలీసులు నోటీసులు జారీ చేశారు. దర్శకుడు శంకర్.. లైకా పొడక్షన్‌లో నిర్మిస్తున్న ఇండియన్ -2 సినిమా సెట్‌లో బుధవారం జరిగిన ప్రమాదంలో ముగ్గురు మరణించిన సంగతి తెలిసిందే. వారిలో శంకర్ పర్సనల్ అసిస్టెంట్ మధు(28) సహా అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణ(34).. ప్రొడక్షన్ అసిస్టెంట్ చంద్రన్(60) ఉన్నారు. ఈ ఘటనపై చెన్నైలోని పూనమలి పోలీసులు లైకా ప్రొడక్షన్స్ అధినేత, చిత్ర నిర్మాత ఎ.సుబస్కరన్‌లపై కేసు నమోదు చేసి నోటిసులు ఇచ్చినట్లు సమాచారం. కాగా ప్రమాదం నుంచి హీరో కమల్ హాసన్, హీరోయిన్ కాజల్ అగర్వాల్ తృటిలో తప్పించుకోగా, డైరెక్టర్ శంకర్ కాలికి గాయమైంది. ఈ ప్రమాదంలో 10 మంది గాయపడగా ప్రస్తుతం వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

**కోటి రూపాయలు ప్రకటించిన కమల్‌హాసన్**

కాగా మరణించిన కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున కమల్ హాసన్ తరువాయి 2లో..

## మెడికల్, డెంటల్ కాలేజీల ఫీజులపై
# దరఖాస్తు గడువు పెంపు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రైవేట్ మెడికల్, డెంటల్, ఆయుష్, నర్సింగ్, పారామెడికల్, అగ్రికల్చర్, హార్టికల్చర్ విద్యాసంస్థల్లో ఫీజుల నిర్ణయానికి దరఖాస్తు గడువును మరో 2వారాలు పొడిగించారు. ఈ మేరకు ఏపీ ఉన్నత విద్య నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ (ఏపీహెచ్ఈఆర్ఎంసీ) సభ్య కార్యదర్శి డాక్టర్ ఎన్.రాజశేఖర్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రైవేట్ మెడికల్, డెంటల్ కాలేజీల యాజమాన్యాల అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు మార్చి 14వ తేదీ వరకు గడువును పొడిగిస్తున్నట్టు తెలిపారు. మెడికల్‌లో యూజీ, పీజీ, సూపర్ స్పెషాల్టీ, డెంటల్‌లో యూజీ, పీజీ, ఆయుష్, నర్సింగ్‌లో యూజీ, పీజీ, డిప్లొమో, పారామెడికల్, అగ్రికల్చర్, హార్టికల్చర్ ప్రోగ్రాములు నిర్వహించే ప్రైవేట్ అన్ ఎయిడెడ్ ప్రొఫెషనల్ విద్యాసంస్థలు ఈ గడువులోగా తమ సమాచారాన్ని ఖజూష్త్రవతీఎఝఖజూ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని రాజశేఖర్‌రెడ్డి సూచించారు.

# వెలిగొండ వేగం పెరగాలి



అమరావతి: గత ఐదేళ్లలో వెలిగొండ ప్రాజెక్టు మొదటి టన్నెల్లో తవ్వింది 600 మీటర్ల మాత్రమేనని.. వైఎస్ జగన్ అధికారం చేపట్టిన తర్వాత 8 నెలల్లో 1.4 కి.మీ తవ్వారని.. ఇద్దరి నాయకుల మధ్య తేడా ఇదేనని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి ట్వీట్ చేశారు. ఆగస్టుకల్లా ఫేజ్-1 ద్వారా ఆయకట్టుకు నీళ్లు వస్తాయని సీఎం వైఎస్ జగన్ చెప్పడం తరువాయి 2లో..




# విశాఖ జిల్లాలో ఆరువేల ఎకరాల భూ సమీకరణ

## విశాఖ జిల్లా కలెక్టర్ వినయ్ చంద్

విశాఖపట్నం: జిల్లాలో భూ సమీకరణ పారదర్శకంగా జరుగుతోందని విశాఖ జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ పేర్కొన్నారు. అర్హులైన అందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయం మేరకు జిల్లాలో ఆరు వేల ఎకరాల భూ సమీకరణ చేస్తున్నట్టు చెప్పారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. గ్రామీణ, అర్బన్ ప్రాంతాల్లో సెంట్ల భూమిని ఇళ్లు నిర్మాణం కోసం అర్హులైన పేదలకు కేటాయిస్తున్నట్లు వివరించారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో పేదల ఇళ్ల స్థలాల కేటాయింపు కోసం భూ సేకరణ చేస్తున్నామని అదంతా పూర్తిగా ప్రభుత్వ భూమిలో మాత్రమే జరుగుతోందన్నారు. దీనికోసం నిర్దిష్టమైన లే అవుట్లు కూడా రూపొందించడమే కాకుండా మార్చి 10 నాటికి పూర్తిస్థాయిలో ప్రక్రియ పూర్తి చేయాలన్న లక్ష్యంతో పని చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

*రైతులకు నష్టం కలిగించం..*

ప్రభుత్వ భూములను సాగుచేస్తున్న వ్యక్తులు కూడా నిర్దిష్టమైన ఆధారాలను బట్టి అభివృద్ధి చేసిన లే అవుట్లలో 900, 450 గజాల చొప్పున కేటాయించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో విశాఖ సిటీ లో ఇళ్ల కోసం రూ. 25 వేలు చొప్పున నగదు డిపాజిట్ చేసిన లబ్ధిదారులకు కేటాయింపు జరుగుతుందని వివరించారు. ఎక్కడ ప్రైవేట్ భూములు తీసుకోవడం కానీ, రైతులకు నష్టం కలిగించే రీతిలో భూ సేకరణ గాని సమీకరణ గాని ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు.



*భూ సమీకరణ కోసం రూ.1300 కోట్లు..*

గిరిజన ప్రాంతం నుంచి కూడా పెద్ద సంఖ్యలో ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తులు వచ్చాయని ఆయా ప్రాంతాల్లో వారికి భూములు కేటాయింపు తరువాయి 2లో..

# మహాశివరాత్రి సందర్భంగా పలువురు వితరణలు




మధురవాడ : శివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం మహా విశాఖ 4 వ వార్డ్ పరిధి పీఎం పాలెం వనిత వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో అమ్మ ఒడి బాలల రక్షణ కేంద్రానికి 2 బియ్యం బస్తాలు, పళ్ళు, బిస్కెట్లు పంపిణీ చేశారు గతంలో కూడా అనేక సేవ కార్యక్రమలు నిర్వహించామని అధ్యక్షులు జి విజయలక్ష్మి తెలిపారు, ఈ కార్యక్రమంలో కార్యదర్శి దాసరి రాజేశ్వరి, సభ్యుల రత్నమాల, కే లక్ష్మి, ప్రసన్నకుమారి, భ్రమరాంబ తదితరులు పాల్గొన్నారు. అలాగే జీవీఎంసీ నాలుగో వార్డు పరిధి రేవళ్ళ పాలెం సమీపంలో మహా శివరాత్రి సందర్భంగా పేద వృద్ధులకు వైయస్సార్ సిపి నాయకులు పిళ్ళా రమణ బాబు ఆధ్వర్యంలో 30 మందికి పది కేజీల రైస్ బ్యాగ్ లను పంపిణీ చేశారు. అక్కడే సమీపంలో ఉన్న అంగన్వాడి స్కూల్ బాత్ రూమ్ నిర్మాణానికి సంబంధించి 20 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు వలన గ్రామాలూ అభివృద్ధి చెందుతాయని ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాలుగో వార్డ్ అధ్యక్షులు బొట్ట అప్పలరాజు, పోతిన ఎల్లాజీ, గుంటుబోయిన సంజీవ్ యాదవ్, పోతిన శ్రీనివాస్, పిళ్ళా సన్యాసిరావు, నాగోతి లక్ష్మణరావు, నాగోతి చిన్న, భూలోక మాత విజ్ఞేశ్వర సేవా సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# విశాలాంధ్ర సంచార పుస్తకాలయం కాదు.. ఇది ఒక పుస్తక ప్రపంచం

- విశాలాంధ్ర సంచార పుస్తకాలయం ప్రారంభం
- నర్సీపట్నం టౌన్ ఎస్సై రమేష్



నర్సీపట్నంః శుక్రవారం నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద విశాలాంధ్ర సంచార పుస్తకాలయంను నర్సీపట్నం టౌన్ ఎస్సై రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విశాలాంధ్ర సంచార పుస్తకాలయం కాదు ఇది ఒక పుస్తక ప్రపంచం అని సంబోధించారు. విశాలాంధ్ర సంచార పుస్తకాలయంని నర్సీపట్నంలో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. పుస్తకాలయంలో ఎందరో మహానుభావులు, కవులు రచించిన పుస్తకాలు ఉన్నాయన్నారు. పుస్తకాలు చదవడం ద్వారానే ఎంతో జ్ఞానాన్ని సంపాదించవచ్చని, ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదవడాన్ని తాము ప్రతి రోజు చేసే నిత్య జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని అన్నారు. ప్రస్తుతం యువత అంతా వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, యూట్యూబ్ అంటూ స్మార్ట్ ఫోన్‌లో కాలాన్ని వృధా చేస్తున్నారని, దీని వలన నష్టమే తప్ప ఎటువంటి లాభం లేదన్నారు. సోషల్ మీడియా ఈ కేటాయించే సమయంలో ఒక మంచి పుస్తకం చదవడం వల్ల ఎంతో జ్ఞానం సంపాదించుకోవచ్చునన్నారు. ఈ విశాలాంధ్ర సంచార పుస్తక ప్రపంచంలో పిల్లల నుండి పెద్దల వరకు మంచి పుస్తకాలు ఆధ్యాత్మికత పుస్తకాలు జికే పుస్తకాలు, ఇంగ్లీష్ లెర్నింగ్ పుస్తకాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఈ యొక్క సదావకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా విశాలాంధ్ర సంచార పుస్తకాలయం సిబ్బంది నర్సీపట్నం విశాలాంధ్ర రిపోర్టర్ శంకర్‌రావు చేతులమీదుగా ఎపిజె అబ్దుల్ కలాం ఒక విజేత ఆత్మకథ పుస్తకాన్ని ఎస్సైకు అందజేశారు.

# కిటకిటలాడిన శివాలయాలు



నర్సీపట్నంః మహాశివరాత్రి సందర్భంగా నర్సీపట్నంలోని శివాలయాలు కిటకిటలాడాయి. పురాతన ఆలయమైన బలిఘట్టం బ్రహ్మలింగేశ్వరస్వామి ఆలయంలో భక్తులు ఉదయం నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. వేకువ జాము నుంచే ఉత్తరవాహినిలో పుణ్యస్నానాలు ఆచరించి శివున్ని దర్శించుకున్నారు. భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు. మహిళలు దుస్తులు మార్చుకు నేందుకు ప్రత్యేక గదులు ఏర్పాటు చేశారు.

నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ స్వామివారిని దర్శించుకొని రుద్రాభిషేకం చేయించుకున్నారు.

అదే విధంగా పెదబొడ్డేపల్లి శివాలయంలో కూడా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి పూజలు నిర్వహించుకున్నారు.

# భక్తులతో కిక్కిరిసిన దారమఠం

గొలుగొండః గొలుగొండ మండలం దారమఠం మహాశివరాత్రి సందర్భంగా భక్తులతో కిటకిట లాడింది. ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి దారమల్లేశ్వరుని దర్శించుకు న్నారు.

ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేయించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. గొలుగొండ ఎస్సై నారాయణరావు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా అన్ని చర్యలు చేసుకున్నారు.

# శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు



కొయ్యూరుః స్థానికంగా వెలసిన శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. శివరాత్రి సందర్భంగా పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ శివాలయానికి విశాఖ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ ఆలయానికి ప్రత్యేకత ఉంది, కోరిన కోరికలు తీరుతాయని ఇక్కడ ప్రజల ప్రగాఢ నమ్మకం. శివరాత్రి సందర్భంగా ఆలయ కమిటీ ఉచిత అన్నదాన సమారాధన కల్పించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. సుమారు 3,000 మంది పూజల చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో పురోహితులు సాయి శర్మ, ధనుంజయ్ శర్మతో పాటు ఆలయ కమిటీ ఎంవివి ప్రసాద్, చిన్న రాజు సహా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# శివునికి ప్రత్యేక పూజలు

నాతవరంః నాతవరం మండలంలో పలు గ్రామాల్లో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. చమ్మచింత, మర్రిపాలెం గ్రామంలో శివాలయం వద్ద మహాశివరాత్రిని పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం నుంచి శనివారం ఉదయం వరకు గ్రామ పెద్దల సహకారంతో ఏకాహం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. శనివారం భారీ అన్నసమారాధాన కార్యక్రమం నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# కారు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి



భీమునిపట్నం : భీమిలి, తగరపువలస రోడ్డు లో ఉన్న చిల్లపేట చెరువు వద్ద గురువారం రాత్రి 10 పదిగంటలకు కారు ఢీ కొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఎ.ఎస్.ఐ సత్తిబాబు ఇచ్చిన వివరాలు మేరకు మృతుడి వయస్సు ఏభై ఏళ్ళు ఉంటాయని నలుపు ప్యాంటు, బిస్కెట్ రంగు టీ షర్ట్ ధరించి ఉన్నాడనీ చెప్పారు. ఈ వ్యక్తి. నడుచు కుంటూ వెళుతుంటే ఇతనిని కారు ఢీకొట్టి ఆగకుండా వెలిపోయిందని స్థానికులు తెలిపారని అన్నారు. మృతిని ఆచూకీ తెలిస్తే 08933 229533 నెంబర్ ను సంప్రదించాలని ఆయన చెప్పారు.

# గుర్తు తెలియని మృతదేహం లభ్యం

భీమునిపట్నం: భీమిలి మండలం, కె.నగరపాలెం పంచాయతీ తిమ్మాపురం తీరానికి గుర్తు తెలియని మృతదేహం కొట్టుకొచ్చినట్లు భీమిలి పోలీసులు తెలిపారు. పోలీసులు ఇచ్చిన వివరాలు ప్రకారం తిమ్మాపురం, పవన్ హేచరీస్ వెనుక తీరప్రాంతంలో గుర్తు తెలియని మృతదేహం కొట్టుకొచ్చినట్లు తెలిపారు. మృతుని వయస్సు 35 నుంచి 40 ఏళ్ళు ఉంటాయని , ఎడమ చేతికి పాము టాటూ వేసి ఉందని తెలిపారు. మృతుడు నల్ల షార్ట్ వేసుకుని ఉన్నట్లు తెలిపారు. మృతుడు ఎవరన్నది తెలియరాలేదు. మృతుని ఆచూకీ ఎవరికైనా తెలిసినట్లయిన భీమిలి పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

# పాడి పశువులకు టీకాలు

కోటవురట్ల : పాడి పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా చూసుకోవాలని కె.వెంకటాపురం పశువైద్యాధికారి డాక్టర్ బాబురావు పడాల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కె.వెంకటా పురం పశువైద్యశాల పరిధిలో గల కె.వెంకటాపురం, కొడవటిపూడి, లింగాపురం, చినబడ్డేపల్లి, టి.జగ్గంపేట గ్రామాల్లో ఫిబ్రవరి 17వ తేదీ నుండి మార్చి 16వ తేదీ వరకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరుగు తుందన్నారు. ఇప్పటి వరకు ఈ టీకాలు 170 పశువులకు వేశా మన్నారు. దీంతో పాటు మూడు నెలలు దాటిన పశువులకు ఇనాఫ్ ట్యాగింగ్ కూడా వేస్తున్నామన్నారు. ఇనాఫ్ ట్యాగింగ్ వేయించడం వలన రానున్న రోజుల్లో దాణాకు సబ్సిడి వర్తిస్తుందన్నారు. గాలికుంటు వ్యాధి వస్తే పాడి రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆయన అన్నారు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## ఖేలో ఇండియా..

సంవత్సరం ఫిబ్రవరి 22వ తేదీ నాటి నుండి మార్చి నెల ఒకటో తేదీ వరకు నిర్వహించనున్నారు. భారతదేశంలో విశ్వవిద్యాలయాల స్థాయిలో నిర్వహించే అతి పెద్దదైన పోటీ ఇది. దీనిలో దేశవ్యాప్తంగా 150కి పైగా విశ్వవిద్యాలయాలకు చెందిన దాదాపుగా 3,500 మంది క్రీడాకారులు పాల్గొంటారు. ఈ ఆటలలో.. విలు విద్య, అథ్లెటిక్స్, కుస్తీ, ఫెన్సింగ్, జూడో, ఈత, వెయిట్ లిఫ్టింగ్, మల్లయుద్ధం, బ్యాడ్‌మింటన్, బాస్కెట్ బాల్, ఫుట్ బాల్, హాకీ, టేబల్ టెన్నిస్, టెన్నిస్, వాలీబాల్, రగ్బి, ఇంకా కబడ్డీ.. ఇలా మొత్తం 17 ఆటలుంటాయి.

## కమల్ హాసన్, శంకర్‌లకు పోలీసు నోటీసులు

ఆర్థిక సాయం అందించనున్నట్లు ప్రకటించాడు. అంతేగాక హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న, గాయపడిన 10 మందిని ఆయన పరామర్శించి ఒక్కొక్కరికి రూ. 50 లక్షల ఇస్తున్నట్లు పేర్కొన్నాడు. లైకా పోడక్షన్ సంస్థ కూడా వారికి సాయం అందిస్తుంది. దర్శకుడు శంకర్ కూడా తోడుంటానని హామీ ఇచ్చారు. ఇక ఈ ఘటనపై చైన్నై పోలీసులు లైకా సంస్థ యజమానితో పాటు, చిత్ర నిర్మాతలపై.. క్రేన్ యాజమాని, ఆపరేటర్లపై ఐపీసీ సెక్షన్ 287 (యంత్రాల విషయంలో నిర్లక్ష్యం వహించడం), 377 పలు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## పీసీసీ ఆఫీస్ బేరర్స్ ఖరారు

యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మహిళా కాంగ్రెస్, సేవాదళ్ చైర్మన్‌లు ఎక్స్‌అఫిషియో సభ్యులుగా వ్యవహరించనున్నారు. పీసీసీ మాజీ అధ్యక్షుడు ఎన్. రఘువీరారెడ్డికి కూడా ఈ రెండు కమిటీల్లో స్థానం దక్కింది. మొత్తంగా చూస్తే మహిళలకు తగిన ప్రాధాన్యం లభించలేదు.

డిసీసీ అధ్యక్షులు వీరే

1. శ్రీకాకుళం: బొడ్డెపల్లి సత్యవతి
2. విజయనగరం: సారగడ్డ రమేశ్‌కుమార్
3. అనకాపల్లి: శ్రీరామమూర్తి
4. కాకినాడ(రూరల్): డాక్టర్ పాండురంగారావు
5. అమలాపురం: కొట్టూరి శ్రీనివాస్
6. రాజమండ్రి(రూరల్): ఎన్‌వీ శ్రీనివాస్
7. నరసాపురం: మారినేడి శేఖర్ (బాబ్జి)
8. ఏలూరు (రూరల్): జెట్టి గురునాథం
9. మచిలీపట్నం: లామ్ తానియా కుమారి
10. విజయవాడ(రూరల్): కిరణ్ బొర్రా
11. నర్సరావుపేట: జి. అలెగ్జాండర్ సుధాకర్
12. ఒంగోలు (రూరల్): ఈదా సుధాకరరెడ్డి
13. నంద్యాల: లక్ష్మీనరసింహరెడ్డి
14. కర్నూలు(రూరల్): అహ్మద్ అలీఖాన్
15. అనంతపురం(రూరల్): ఎస్. ప్రతాపరెడ్డి
16. హిందూపురం: కె. సుధాకర్ (మాజీ ఎమ్మెల్యే)
17. నెల్లూరు (రూరల్): దేవకుమార్‌రెడ్డి
18. చిత్తూరు: డాక్టర్ సురేశ్‌బాబు

## విశాఖ జిల్లాలో ఆరువేల ఎకరాల భూ సమీకరణ

జరుగుతుందని చెప్పారు. ప్రధానంగా ఏజెన్సీలో పాడేరు ప్రాంతంలో ఎక్కువగా ప్రభుత్వ భూమి ఉండడంతో ఆ ప్రాంతంలో ఎక్కువ మందికి ఇళ్ల స్థలాలు కేటాయింపు జరుగుతుందన్నారు. పినగాడి లో పేదల కోసం రూపొందిస్తున్న లే అవుట్ లో మా భూమి పూర్తిగా ప్రభుత్వ ఖాళీ స్థలం గా చెప్పారు. రైతులకు ఇబ్బంది కలిగించే రీతిలో ఎక్కడ భూమి తీసుకోవడం లేదన్నారు. రైతులకు భూ సమీకరణ కింద ఇచ్చే ప్రతి రూపాయి నేరుగా వారి ఖాతాలోనే వేస్తున్నామ ని చెప్పారు.. భూసమీకరణ కోసం రూ. 1300 కోట్లు ప్రభుత్వం నిర్దేశించిందని కలెక్టర్ వెల్లడించారు.

## వెలిగొండ వేగం పెరగాలి

ప్రకాశం జిల్లా రైతులకు ఊరటనిస్తుందని ఆయన ట్విట్టర్‌లో పేర్కొన్నారు. ముస్లిం మైనారిటీల హక్కులకు భంగం కలిగించే ఏ చర్యలను, వారిని అభద్రతా భావానికి గురిచేసే ప్రయత్నాన్ని వైఎస్ జగన్ ప్రభుత్వం అంగీకరించదని మరో ట్వీట్‌లో సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. ఎన్‌పీఆర్ ప్రస్తుత రూపం మాకు ఆమోద యోగ్యం కాదు. ఇప్పటికే జీవో తెచ్చాం. అవసరమైతే అసెంబ్లీలో తీర్మానం చేయడానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని ఆయన ట్విట్టర్‌లో పేర్కొన్నారు.

# అన్నవరం ఆలయానికి కొత్త పాలకమండలి

అమరావతి: తూర్పుగోదావరి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం వీర వేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానానికి పాలక మండలిని రాష్ట్ర ప్రభుత్వం నియమించించింది.

ఆలయానికి కొత్త ట్రస్ట్ బోర్డును ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి వి. ఉషారాణి ఉత్తర్వులు జారీ చేశారు. వ్యవస్థాపక కుటుంబ సభ్యుడు, ఆలయ ప్రధాన అర్చకుడితో పాటు 16 మందికి ఈ ట్రస్ట్ బోర్డులో అవకాశం కల్పించారు. ప్రభుత్వం గుర్తించిన వ్యవస్థాపక కుటుంబ సభ్యులు చైర్మన్‌గా వ్యవహరిస్తారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

అన్నవరం దేవస్థానం పాలకమండలి సభ్యులు వీరే..

1. వ్యవస్థాపక కుటుంబ సభ్యులు (చైర్మన్)
2. సాధు దుర్గ
3. కర్రి భామిరెడ్డి
4. కలగా రామజోగేశ్వర శర్మ
5. వాసిరెడ్డి జగన్నాథం
6. నర్రా మహేశ్వరి
7. గాదె రాజశేఖరరెడ్డి
8. చిట్టూరి సావిత్రి
9. అప్పారి లక్ష్మి
10. ముత్యాల వీరభద్రరావు
11. మోకా సూర్యనారాయణ
12. చాగంటి వెంకట సూర్యనారాయణ
13. ములికి సూర్యవతి
14. బి. ఆశాలత
15. కర్రా వెంటకలక్ష్మి
16. కొండవీటి సత్యనారాయణ (ప్రధాన అర్చకుడు)

# ఇంజిన్ నుంచి విడిపోయిన బోగీలు

విజయవాడ: షిర్డీ ఎక్స్‌ప్రెస్ రైలుకు విజయవాడలో శుక్రవారం పెద్ద ప్రమాదం తప్పింది. రైలు అజిత్‌సింగ్ నగర్‌లో ఉండగా ఇంజన్ నుంచి బోగీలు ఒక్కసారిగా వేరైపోయాయి. వెంటనే స్పందించిన రైల్వే సిబ్బంది ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఏం జరుగుతుందో తెలియక ప్రయాణికులు గాభరా పడ్డారు. ప్రమాదం తప్పడంతో రైల్వే అధికారులతో పాటు ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. సాంకేతిక సమస్య తలెత్తడం వల్లే ఇంజిన్ నుంచి బోగీలు విడిపోయినట్టు అధికారులు వెల్లడించారు. సమస్యను పరిష్కరించి రైలును అక్కడి నుంచి పంపించారు. సాంకేతిక సమస్య తలెత్తడానికి గల కారణాలపై ఉన్నత అధికారులు ఆరా తీస్తున్నారు. సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించినట్టు తేలితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# దళితుల డి పట్టా భూములకు పరిహారాన్ని ఇవ్వాలి

నర్సీపట్నం : ప్రభుత్వం హౌసింగ్ నిమిత్తం సేకరిస్తున్న దళితుల డి పట్టా భూములకు నష్టపరిహారం అందించాలని దళిత హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు యాదగిరి దాసు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని వేములపూడి గ్రామంలో దళితుల డి పట్టా భూములు సేకరిస్తున్న భూములను ప్రత్యేకంగా పరిశీలన చేశారు. గ్రామంలోని నాయకులను, మండల నాయకులతో కలిసి పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా దాసు మాట్లాడుతూ గత ఎన్నో ఏళ్లుగా దళితులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వకపోగా ఉన్న డి పట్టాలను తీసుకోవడం దారుణమన్నారు. ఇకనైనా డి పట్టా భూములు సేకరించిన, తీసుకుంటున్న దళితులందరికి పరిహారం అందించాలని కోరుతున్నామన్నారు. పర్యటనలో మండల కార్యదర్శి ఎం.అప్పలరాజు మాట్లాడుతూ సాగుయోగ్యమైన భూములు అందించడంలో ప్రభుత్వాలు విఫలం చెందాయని చెప్పడంలో ఎటువంటి అనుమానం లేదన్నారు. సాగుయోగ్యమైన రెండు ఎకరాల భూమిని పంచి ఇస్తామని దివంగత ముఖ్యమంత్రి వైయస్.రాజశేఖర్‌రెడ్డి తెలియజేశారన్నారు. అయినప్పటికీ నేటికి అది కార్యరూపం దాల్చలేదని ఆవేదన వ్యక్తంచేశారు. సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి నూకరాజు, తదితరులు పాల్గొన్నారు.



డి హెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో డి పట్టా భూములు పరిశీలన

# సిట్ అప్స్‌తో ఫ్రీగా ప్లాట్‌ఫాం టికెట్!

న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలోని ఆనంద్ విహార్ రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన ఓ మెషీన్ అటు ప్రయాణికులను, ఇటు నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఎలాంటి ఖర్చు లేకుండా ఆ మెషీన్ ఉచితంగా ప్లాట్‌ఫాం టికెట్లు అందిస్తోంది. దాంతో అక్కడ ఉచిత టికెట్ల కోసం కాసింత ఒళ్లు వంచుతున్నారు. ఇంతకూ విషయమేంటంటే ఫిట్‌నెస్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఆనంద్ విహార్ రైల్వే స్టేషన్‌లో ఫ్రీగా ప్లాట్‌ఫాం టికెట్ ఇచ్చే యంత్రాన్ని నెలకొల్పారు. ఆ యంత్రం ఎదురుగా నిలుచుని కొద్దిదసేపు సిట్ అప్స్ చేస్తే చాలు.. మెషీన్ ఉచిత ప్లాట్‌ఫాం టికెట్ ఇచ్చేస్తుంది.

ఇక ఈ విషయానికి సంబంధించి కేంద్ర రైల్వే మంత్రి పీయూష్ గోయల్ ట్విటర్‌లో ఓ వీడియో షేర్ చేశారు. ఫిట్‌నెస్‌తో మనీ సేవ్ చేసుకోండని క్యాప్షన్ ఇచ్చారు. ఫిట్‌నెస్‌ను పోత్సహించేందుకు ఢిల్లీలోని ఆనంద్ విహార్ రైల్వే స్టేషన్‌లో ఒక అసాధారణ ప్రయోగానికి శ్రీకారం చుట్టాంఅని పేర్కొన్నారు. వీడియోలో ఓ వ్యక్తి మెషీన్ ఎదురుగా నిలుచుని కాసేపు సిట్ అప్స్ చేయడంతో.. అతనికి ఉచిత ప్లాట్‌ఫాం టికెట్ లభించింది. ఈ వీడియో ట్విటరటీ దృష్టిని ఆకర్షించింది. గంటల వ్యవధిలోనే అది వైరల్ అయింది. 1.5 లక్షల వ్యూస్, 29 వేల లైకులు, 10 వేల రీట్వీట్లతో అది దూసుకుపోతోంది.

# గీతం ఎంబిఎ, బిబిఎ కోర్సులలో ప్రవేశాలు

## 29న జాతీయ స్థాయి ఆన్‌లైన్ పరీక్ష

సాగర్‌నగర్: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ద్వారా నిర్వహిస్తున్న ఎంబిఎ, బిబిఎ, బికామ్, ఇంటిగ్రేటెడ్ ఎంబిఎ కోర్సులలో 2020 విద్యాసంవత్సరం ప్రవేశాలకు ఫిబ్రవరి 29వ తేదీన ఆన్‌లైన్ ప్రవేశ పరీక్ష జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు ఇనిస్టిట్యూట్ డైరక్టర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు తెలిపారు.

గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ద్వారా ఎంబిఎలో మార్కెటింగ్, ఫైనాన్స్,సిస్టమ్స్, ఆపరేషన్స్ మరియు బిజినెస్ ఎనలిటిక్స్ స్పెషలైజేషన్స్ తో పాటు ఎంబిఎ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్, ఎంబిఎ ఫిన్‌టెక్, ఎంబిఎ ఇంటర్నేషనల్ బిజినెస్, ఎంబిఎ ఇంటర్నేషనల్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్, ఎంబిఎ గ్లోబల్ లాజిస్టిక్స్ అండ్ సప్లై చైన్ మేనేజ్‌మెంట్ కోర్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ ఏడాది నుంచి కొత్తగా ఎంబిఎ హస్పటల్ మేనేజ్‌మెంట్, ఎగ్జిక్యూటివ్ ఎంబిఎ కోర్సులను ప్రారంభిస్తున్నామని డైరక్టర్ తెలిపారు. ఎగ్జిక్యూటివ్ ఎంబిఎ కోర్సును వివిధ పరిశ్రమలలో పనిచేస్తున్నవారికి ఈ కోర్సు నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు.

అండర్ గ్రాడ్యుయేట్ స్థాయిలో బిబిఎ మేనేజ్‌మెంట్ అకౌంటింగ్, బిబిఎ ఫిన్‌టెక్, బిబిఎ లాగిస్టిక్స్, బిబిఎ ఫైనాన్సియల్ మార్కెట్స్, బిబిఎ బిజినెస్ అనలటిక్స్, బిబిఎ ఎంట్రపైన్యూర్ కోర్సులను, అంతర్జాతీయ అకౌంటింగ్ సంస్థలు సీమా, ఎసిసిఎలతో కలసి చ్యాచులర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ కోర్సును, బికాం (ఆనర్స్) కోర్సును నిర్వహిస్తున్నామని డైరక్టర్ తెలిపారు.

వివిధ రాష్ట్రాల నుంచి విద్యార్థులు పెద్ద ఎత్తున దరఖాస్తు చేసుకుంటూ ఉండటంతో పోస్ట్ గ్రాడ్యుయేట్, అండర్ గ్రాడ్యుయేట్ ప్రవేశాలకు వేరు, వేరుగా ఆన్‌లైన్ ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు.

యుజి, పిజి కోర్సులకు ఫిబ్రవరి 29 తేదీన ఆన్‌లైన్‌లో ప్రవేశపరీక్ష ఉంటుందని దీనికి గీతం మేనేజ్‌మెంట్ కోర్సులలో ప్రవేశానికి సంభందించి అర్హతలు, ఫీజల వివరాలు, ఆన్‌లైన్ ధరకాస్తులకు వెబ్ సైట్ www.gim.gitam.eduను పరిశీలించవలసిందిగా సూచించారు.

# రాజధాని భూముల వ్యవహారంపై ప్రభుత్వం కీలక నిర్ణయం



అమరావతి: రాజధాని భూముల వ్యవహారంపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మంత్రివర్గ ఉపసంఘం నివేదికలో పేర్కొన్న అంశాలపై విచారణ జరిపేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందంతో సిట్ ఏర్పాటు చేసింది. ఇంటెలిజెన్స్ డీఐజీ కొల్లి రఘురాంరెడ్డి నేతృత్వంలో 10 మంది సభ్యులతో సిట్ ఏర్పాటు చేసింది. భూ లావాదేవీల్లో అక్రమాలు జరిగాయని మంత్రివర్గ ఉపసంఘం నివేదికలో పేర్కొంది. ఆ లావాదేవీలతో సంబంధమున్న వ్యక్తులనెవరినైనా విచారణకు పిలిచే అధికారం ఉందంటూ ప్రత్యేకంగా జీవో జారీ చేసింది. రాష్ట్ర విభజన తర్వాత చంద్రబాబు హయాంలో తీసుకున్న నిర్ణయాలు, చేపట్టిన ప్రాజెక్టులు, ఏర్పాటు చేసిన సంస్థలు, కార్పొరేషన్లు, అన్నింటిపైనా సమగ్ర విచారణకు ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. మంత్రివర్గ ఉపసంఘం ఇచ్చిన నివేదిక ఆధారంగా సిట్ దర్యాప్తు చేపట్టనుంది. ఇంటెలిజెన్స్ డీఐజీ కొల్లి రఘురామరెడ్డి ఆధ్వర్యంలో 10మంది సభ్యులతో సిట్ ఏర్పాటు చేసింది. గత ఐదేళ్లలో ప్రభుత్వ వ్యవహారాలకు సంబంధించి ఎవరినైనా విచారణకు పిలిచే, ప్రశ్నించే అధికారం సిట్‌కు ఉందంటూ జీవో జారీ చేసింది. గత ప్రభుత్వ నిర్ణయాలను, పథకాలను తిరగదోడేందుకు జగన్ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. సీఆర్డీఏ పరిధిలో భూలావాదేవీలు సహా అన్ని ప్రభుత్వ పథకాలు, కార్పొరేషన్ల వ్యవహారాలు సిట్ పరిధిలోకి వస్తాయంటూ జీవోలో స్పష్టం చేసింది.

# వైజాగ్ ఆర్టిస్ట్స్ టోర్నమెంట్



విశాఖ సిటీ : నవ్యాంధ్ర రాష్ట్రంలో అన్ని రంగాల కళాకారుల ఐక్యత సంఘీభావాన్ని తెలియజేస్తూ ఈ నెల 22, 23 తేదీలలో విశాఖ నగరంలో జ్ఞానాపురం జూబ్లీ స్కూలు గ్రౌండ్ నందు రాష్ట్ర స్థాయిలో వైజాగ్ ఆర్టిస్ట్స్ క్రికెట్ టోర్నమెంట్ (వియాక్ట్) ఫ్రెండ్‌షిప్‌కప్ పేరున క్రికెట్ పోటీలను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు టోర్నమెంట్ నిర్వాహకులు సీనియర్ వీడియో జర్నలిస్ట్, సఖిత్ క్రియేషన్స్ యం.డి. గణేష్ రథో మరియు విష్ణు స్కూల్ అధినేత డైరెక్టర్ సినీ చిత్ర నిర్మాత, దర్శకులు, నటుడు రెడ్డం యాదకుమార్ శుక్రవారం సంయుక్త పత్రికా ప్రకటనలో తెలియజేసారు.

22న ఉదయం 8.30 నిలకు ప్రారంభమయ్యే టోర్నమెంట్‌ను ముఖ్య అతిథులుగా విశాఖ నగర యం.పి. ఎం.వి.వి. సత్యనారాయణ, వి.ఎం.ఆర్.డి.ఎ. ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ ప్రారంభిస్తారు. ప్రత్యేక గౌరవ అతిథులుగా 'స్టార్ మేకర్' నటులు లంక సత్యానంద్, సినిమాటోగ్రాఫర్, దర్శకులు కళ, రఘు, కనకమహాలక్ష్మి దేవస్థానం మాజీ ఛైర్మన్ వంకాయల సన్యాసి రాజు, విశ్రాంత అడిషనల్ డిప్యూటీ పోలీస్ కమీషనర్ మహమ్మద్ ఖాన్, విశాఖ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షడు గంట్ల శ్రీనుబాబు, కార్యదర్శి దుర్గారావు, జి.వి.యం.సి. స్పోర్ట్స్ డైరెక్టర్, యు.సి.డి. ప్రాజెక్ట్ డైరెక్టర్ డా వై.శ్రీనివాసరావు, గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్ హోల్డర్ కోరుకొండ రంగారావు, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్ హోల్డర్ వేముల భాస్కరాచారి పాల్గొంటారని తెలియజేస్తున్నాం.

రాష్ట్రంలో అన్ని కళారంగాలకు చెందిన కళాకారులతో పాటు సినీ పరిశ్రమలోని 24 క్రాఫ్ట్ కళాకారులు ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో మొత్తం 8 గ్రూపులుగా పాల్గొననున్నాయి. అవి బీచ్ బోయిస్, సింహగిరి లెవెన్స్, కైలాస్ నైట్స్, రెడ్ హిల్స్ రైడర్స్, డాల్ఫిన్ డాన్స్, స్టీల్ సిటీ రాక్స్, హార్బర్ హార్సెస్, లైట్ హౌస్ లెవెన్స్ పేరున కళాకారులు క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొంటారు.

# అజ్మీర్ షరీఫ్ దర్గాకు చాదర్ పంపిన ప్రధాని మోదీ



న్యూఢిల్లీ: అజ్మీర్ షరీఫ్ దర్గాలోని సూఫీ మత గురువు మొయినుద్దీన్ చిస్తీ సమాధిపై కప్పేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ చాదర్ పంపారు. ఏటా క్రమం తప్పకుండా ఆయన చాదర్ పంపడం సంప్రదాయంగా పెట్టుకున్నారు. అజ్మీర్ షరీఫ్‌కు చెందిన బృందానికి ఆయన ఈ చాదర్ అందించారు. ఈ నెల 25న దీన్ని మొయినుద్దీన్ చిస్తీ సమాధిపై కేంద్ర మంత్రి ముక్తార్ అబ్బాస్ నఖ్వీ కప్పుతారు. దేశంలో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలంటూ ప్రధాని పంపిన సందేశాన్ని కూడా అక్కడ చదువుతారు.

# భద్రత కల్పించండి.. ఎస్పీని కలిసిన టీడీపీ మాజీ మంత్రి



విశాఖపట్నం : గిరిజన ప్రాంత నేతలకు భద్రత కల్పించాలంటూ మాజీ మంత్రి కిడారి శ్రవణ్ కుమార్ ఎస్పీని కలిసి వినతి పత్రం ఇచ్చారు. తమ నాన్నకు భద్రత లేకపోవడం వల్ల మావోయిస్టుల చేతిలో హత్య చేయబడ్డారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం తనకు 18 మంది భద్రతా సిబ్బందిని కల్పించిందని, ఈ ప్రభుత్వం భద్రత పూర్తిగా తొలగించిందని శ్రవణ్ తెలిపారు. మావోయిస్టుల వల్ల ఎవరి ప్రాణం పోయినా దానికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలన్నారు. మావోయిస్టుల ముప్పు లేదని ప్రభుత్వం చెబుతోందని, అలాంటప్పుడు ఏజెన్సీ అంతటా గ్రేహౌండ్స్ బలగాలు ఎందుకు గాలిస్తున్నాయని కిడారి శ్రవణ్ ప్రశ్నించారు.

# శివరామకృష్ణ ఆలయంలో మహాశివరాత్రి పూజలు



విశాఖ సిటీః అస్సాం గార్డెన్స్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా గల దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ శివరామకృష్ణ దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా వైదిక సాంప్రదాయ రీతిలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆలయంలో వేంచేసియున్న శ్రీ ఉమా చంద్రమౌళీశ్వరునికి అభిషేకములు, పంచామృతాభిషేకములు, విభూది అర్చన, రుద్రాభిషేకములు అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించడమైనది. శివరాత్రి సందర్భంగా స్వామి దర్శనానికి విచ్చేసిన భక్తులు వేకువజామునుంచే తమ పేరు గోత్ర నామాలతో అభిషేకములు నిర్వహించుకున్నారు. తండోపతండాలుగా భక్తులు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించుకొని మరియు ఉచిత దర్శనాన్ని కూడా చేసుకున్నారు. విచ్చేసిన భక్తులందరికీ తీర్థప్రసాదంతో పాటు పులిహోర ప్రసాదము వితరణ చేసినాము. పంచాక్షరి నామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి బండారు ప్రసాద్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి. రాజశేఖర్, ఆలయ అర్చకులు చంద్రమౌళీశ్వర శర్మ, భార్గవ్ శర్మ, సాయికృష్ణ, ఆలయ సిబ్బంది పరిసర ప్రాంతవాసులు వివిధ ప్రాంతాలనుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహాశివరాత్రి లింగోద్భకాల సమయాన మహాన్యాస పూర్వక రుద్రాభిషేకమును నిర్వహిస్తున్నామని తెలిపారు.

# ఘనంగా ఎమ్మెల్యే అధీప్ జన్మదిన వేడుకలు

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పరవాడ వైసీపీ శ్రేణులు



పరవాడ : పెందుర్తినైనిమిక్ శాసన సభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ జన్మదిన వేడుకులు శుక్రవారము ఘనంగా జరి గాయి. అయన్ను వైసీపీ సిఇసి సభ్యులు పైలశ్రీనువాసురావు, జిల్లా ప్రధాన కార్య దర్శి చుక్కరామునాయుడు, పరవాడ వైసీపీ అధ్యక్షులు సిరపురపు అప్పల నాయుడు,ఎఫ్ సిఐ మెంబర్ పైల సన్యిశిరాజు, వైసిపి బూత్ కన్వీనర్ వెన్నెల సన్యాశిరావు, యూత్ ప్రెసిడెంట్ పెదిశెట్టి శేఖర్, పైల అప్పలనాయుడు తదితరులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరము వైసిపి శ్రేణులు మాట్లాడుతూ ఎమ్మెల్యే అధీప్‌రాజ్ ఇటువంటి జన్మదిన వేడుకలు మరిన్నీ జరిపికోవాలనీ అన్నారు. అతిచిన్న వయస్సుల్లోనే సర్పంచ్ పదవి నుండి శాసనసభ్యునిగా ఎదుగారని, రానున్నరోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని అకాంక్షించారు. ఈ కార్య క్రమంలో నాయకులు, కార్యకర్తలు మరియు అధీప్‌రాజ్ అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో మహాశివరాత్రి పూజలు



మధురవాడః మహాశివరాత్రి సందర్భంగా మధురవాడ పరిసర ప్రాంతాల్లో శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వేకువజామునుంచే ఆలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మహా విశాఖ 4వ వార్డు పరిధి పీఎంపాలెం అంజనాద్రి కొండపై వెలసిన శ్రీ శృంగేరి శంకరమఠం ఆలయంలో ప్రధాన అర్చకులు బూర్ల శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుండి విశేష పూజలు అర్చనలు జరిగాయి, అలాగే సాయంత్రం నుంచి లింగోద్భవ సమయం వరకు సామూహిక రుద్రాఅభిషేకాలు జరిపారు అంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రంలో అర్చకులు అభిషేక్ తివారి, రామారావు, సర్వదేవుళ్లు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అలాగే బక్కన్నపాలెంలో శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయంలో అర్చకులు గురునాథ రామ శర్మ ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా 121 కొబ్బరికాయలతో అభిషేకాలు మరియు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

# మహాశివరాత్రి సందర్భంగా అమరనాథ్ దివ్య దర్శనం



విశాఖ సిటీః శివరాత్రి సందర్భంగా రాజయోగ మెడిటేషన్ సెంటర్ లో ఈ నెల 20, 21, 22న అమరనాథ్ దివ్య దర్శనమును చేసుకుని ఉపవాస జాగరణ ఆధ్యాత్మిక రహస్యాన్ని తెలుసుకోవడానికి స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. సదాశివ అనగా కళ్యాణకారుడు, మంగళకారుడు, జ్యోతిర్బిందు స్వరూపుడు, నిరాకారుడు, సర్వ మానవాళికి సదా సుఖశాంతులను, ఆనందాలను ప్రసాదించే సదాశివ పరమపిత పరమాత్మ... వారు ఈ భువి పైకి అవతరించిన శుభమైన రోజు మహాశివరాత్రి.. మరి ఈ పండుగ రోజున ఉపవాస జాగరణలు చేయడమంటే...? ఉపవాసము- అంటే సమీపంగా ఉండడం. సర్వ గుణ సంపన్నుడు, సర్వశక్తిమంతుడైన శివ పరమాత్మునిపై మనస్సు, బుద్ధిని లగ్నము చేయడమే ఉపవాసము. జాగరణ- అంటే మేలుకుని ఉండడం. శివ పరమాత్మ అవతరించిన శుభతరుణంలో విషయ వికారాల నుండి మనస్సును దూరంగా ఉంచి పరమాత్ముని స్మృతి చేయడమే సత్యమైన జాగరణ.

# తండ్రితో పాటు భారత పర్యటనకు ఇవాంకా!



న్యూఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత పర్యటనలో ఆయన కూతురు, సలహాదారు ఇవాంకా ట్రంప్ కూడా భాగస్వామ్యం కానున్నట్లు సమాచారం. ఈనెల 24, 25 తేదీల్లో ట్రంప్ భారత్‌లో పర్యటించనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆయనతో పాటు పలువురు అధికారులు సహా అమెరికా మొదటి మహిళ మెలానియా ట్రంప్ కూడా భారత్‌కు వస్తున్నారు. ఇక తాజా సమాచారం ప్రకారం.. వీరితో పాటు ఇవాంకా, ఆమె భర్త జారేద్ కుష్నర్ కూడా వస్తున్నట్లు ఓ జాతీయ మీడియా పేర్కొంది. ఈ క్రమంలో ట్రంప్, మెలానియా, ఇవాంకా తొలుత అహ్మదాబాద్ వెళ్లి.. ఆ తర్వాత ఆగ్రాలో తాజ్‌మహల్‌ను సందర్శించి.. అనంతరం ఢిల్లీకి వెళ్లనున్నట్లు తెలిపింది. కాగా మెలానియాతో కలిసి ఇవాంకా విదేశాల్లో పర్యటించడం ఇదే తొలిసారి. ఇక 2017లో ఇవాంకా భారత్‌లో పర్యటించిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లో జరిగిన ప్రపంచ పారిశ్రామికవేత్తల ఎనిమిదో శిఖరాగ్ర సదస్సు (జీఈఎస్) కు ఆమె హాజరయ్యారు. మరోవైపు.. ట్రంప్ తాజా పర్యటనలో భాగంగా వాణిజ్యపరంగా భారత్‌తో పలు ఒప్పందాలు కుదుర్చుకుంటారని భావిస్తున్న తరుణంలో.. వాణిజ్యం విషయంలో భారత్ సరిగ్గా వ్యవహరించడం లేదని ఆయన ఆరోపించారు. ఈ ఏడాది నవంబర్‌లో జరిగే అమెరికా అధ్యక్ష ఎన్నికల్లోపు భారత్‌తో భారీ వాణిజ్య ఒప్పందం కుదరకపోవచ్చన్న సంకేతం ఇచ్చారు. భారత దేశంతో వాణిజ్య ఒప్పందం చేసుకోవచ్చు. అయితే, తర్వాత కోసం దీన్ని పొదుపు చేస్తున్నాను అని వ్యాఖ్యానించారు. ఇక ఇతర దేశాలతో వాణిజ్యం విషయంలో అమెరికా ప్రయోజనాలే పరమావధిగా ట్రంప్ వ్యవహరిస్తున్న విషయం ప్రపంచానికి తెలిసిందే.

# పతక గ్రహీతలకు భీమిలి ఇన్‌ఛార్జి అభినందనలు

భీమునిపట్నం : భీమిలి మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు (అవంతి) క్యాంపు కార్యాలయం లో స్థానిక స్మిత్ స్ట్రీట్‌కు చెందిన కందుకూరి లావణ్య, పంచకుల మండలం, హరియాణలో, టౌ దేవి లాల్ స్టేడియంలో నిర్వహించిన ఆల్ ఇండియా మాస్టర్స్ అథ్లెటిక్ చాంపియన్‌షిప్ -2020లో బ్రాంజ్ మెడల్ సాధించారు . ఆమెను భీమిలి ఇన్ ఛార్జ్ ముత్తంశెట్టి మహేశ్ అభినందించారు . ఈ కార్యక్రమంలో భీమిలి పట్టణ నాయకులు పి ఎర్రయ్య రెడ్డి, ఎ నరసింగ రావు వి కొండబాబు, తదితరులు పాల్గొన్నారు.

# అచ్చెన్న, గణేష్‌పై వైసీపీ దుష్ప్రచారాన్ని ఖండించిన చంద్రబాబు

గుంటూరు: అచ్చెన్నాయుడు, వాసుపల్లి గణేష్‌పై వైసీపీ నేతల దుష్ప్రచారాన్ని మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు ఖండించారు. టీడీపీ బీసీ నేతల్ని టార్గెట్ చేయడం హేయమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలంటే వైఎస్ జగన్‌కు చిన్నచూపని, బీసీ నేతలు ఎదగడాన్ని జగన్ సహించలేడని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

బలహీనవర్గాల గొంతు నొక్కేందుకే కౌన్సిల్ రద్దుపై తీర్మానం చేశారని చెప్పారు. 31 మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు, ఎమ్మెల్సీలుగా ఉండటాన్ని జగన్ ఓర్వలేకపోయారన్నారు. బీసీలపై ద్వేషంతోనే ఆదరణ పథకం రద్దు చేశారని తెలిపారు. కార్పొరేషన్ల నిధులన్నీ దారి మళ్లించి స్వాహా చేశారన్నారు. తుగ్లక్ నిర్ణయాలను అసెంబ్లీలో అచ్చెన్న, గణేష్ ఎండగట్టారని చెప్పారు. జగన్ అవినీతి బురదలో పూర్తిగా కూరుకుపోయాడన్నారు. ఆ బురద టీడీపీ నేతలకు అంటించాలని కుతంత్రాలు చేస్తున్నారని మండిపడ్డారు. సాక్షి అబద్ధాల మీడియాగా జగన్ అసెంబ్లీలోనే చెప్పారన్నారు. అవినీతిలో పుట్టిన మీడియా సాక్షి ఛానల్, పేపర్, అవినీతిపై రాయడం హాస్యాస్పదమని చంద్రబాబు విమర్శించారు.

# విజయభాను సంపాదకీయం

## పెరుగుతున్న ప్రమాదాలు

దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు, మరణాల సంఖ్య పెరుగుతున్న తీరు ఆందోళన కలిగిస్తున్నది. కేంద్ర రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వశాఖ విడుదల చేసిన రోడ్డు ప్రమాదాల నివేదిక- 2018 ఇదే వాస్తవాన్ని చాటిచెబుతున్నది. గతంలో వలె తమిళనాడు, మధ్యప్రదేశ్ ప్రథమ, ద్వితీ య స్థానాల్లో నిలిచాయని కేంద్ర నివేదిక తెలియజేయటం గమనార్హం. దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల్లో తెలంగాణ 8వ స్థానంలో నిలిచింది. కొన్నేండ్లుగా రాష్ట్ర పోలీసులు రోడ్డు ప్రమాదాల నివారణ కోసం, ముఖ్యంగా నగరాల్లో చేపడుతున్న ప్రత్యేక చర్యల నేపథ్యంలో కూడా తాజా గణాంకాలు భీతిగొలిపేవిగానే ఉన్నాయి. ఈ ఏడాది తెలంగాణలో 6,051 రోడ్డు ప్రమాదాలు జరిగితే, ఇందులో జాతీయ రహదారులపై 2,064, రాష్ట్ర రహదారులపై 1,165 ప్రమాదాలు జరిగాయని కేంద్ర నివేదిక తెలిపింది. ఈ ప్రమాదాల్లో రాష్ట్రవ్యాప్తంగా 6,603 మంది ప్రాణాలు కోల్పోగా, హైదరాబాద్‌లోనే 2,846 మంది చనిపోయారు. ఈ మధ్యనే హైదరాబాద్ నగరంలో జరిగిన రోడ్డుప్రమాదాలు ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నాయి. మాదాపూర్‌ఫ్లై ఓవర్‌పై అతివేగంతో దూసుకుపోయిన కారు రోడ్డుపై పడి ఓ మహిళ చనిపోయింది. మరో ఘటనలో రాంగ్‌రూట్‌లో దూసుకుపోయిన కారు ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో ఓ ఐటీ ఉద్యోగి ప్రాణాలు కోల్పోగా మరో మహిళా ఉద్యోగి తీవ్రగాయాలతో ప్రాణాపాయ స్థితిలో దవాఖానలో చికిత్స పొందుతున్నది. ఈ రోడ్డు ప్రమాదాల్లో అతివేగంతో వాహనాలు నడిపినవారితో పాటు, ఏ సంబంధం లేని రోడ్డు ప్రయాణికులు కూడాప్రాణాలు కోల్పోతున్న తీరు పెద్ద విషాదం. ఆధునికాభివృద్ధికి రోడ్డు రవాణా వ్యవస్థలను సంకేతంగా భావిస్తారు. ఎంత నాణ్యతతో కూడి న రోడ్డు రవాణా రహదారులు విస్తరించి ఉంటే అంతగా అభివృద్ధి చెందినదని చెబుతారు. గత రెండు దశాబ్దాలుగా ఆధునికాభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోడ్డు, రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నాయి. పల్లెలను పట్టణాలతో అనుసంధానం చేస్తున్నారు. రవాణా సౌకర్యాలతో వర్తక వాణిజ్యాలను వృద్ధిపరుస్తూ ఆధునికాభివృద్ధికి బాట లు వేస్తున్నారు. అయితే రోడ్డు ప్రమాదాలు కూడా అదేస్థాయిలో పెరిగిపోతున్న తీరు ఆందోళన కలిగిస్తున్నది. దేశంలో సగటున గంటకు 55 ప్రమాదాలు జరుగుతున్నాయి, 17 మంది చనిపోతున్నారు. దేశవ్యాప్తంగా రోజుకు సుమారు 400 మంది మృత్యువాత పడుతున్నారు. ఈ ప్రమాదాలన్నింటికీ ప్రధాన కారణం రోడ్డు నియమ నిబంధనల పట్ల అవగాహన లేకపోవటమే. రాంగ్‌రూట్‌లో వాహనం నడుపటం, సిగ్నల్ అతిక్రమించ డం, అతివేగం, మద్యం తాగి లేదా, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ నడుపటం వంటివి ప్రమాద హేతువులని అధ్యయనాలు తెలుపుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నా ఆశించిన ఫలితాలుండటం లేదు. రోడ్డు నియమాలు అతిక్రమించినవారిపై భారీ జరిమానాలు, జైలుశిక్షలు విధిస్తున్నా ప్రమాదాల జోరు తగ్గకపోవటానికి కారణం ప్రధానం నియమాలు పాటించే సోయి సమాజంలో లేకపోవటమే. ప్రమాదం జరిగి మనిషి ప్రాణాలు కోల్పోగానే రోడ్డు నిర్మాణ తీరు, నిర్వహణా లోపాలను ఎత్తిచూపటంలో చూపుతున్న ఆసక్తి, నిబంధనలు పాటించటంలో చూప కపోవటం విషాదం. మైనర్లు ద్విచక్ర వాహనాలు, కార్లు అతివేగంతో నడుపుతూ ప్రమాదాలకు కారణమైన ఘటనలు అనేకం. రాష్ట్ర పోలీసులు వాహనాలు నడుపుతున్న మైనర్లకు, వాహన యజమానులైన తల్లిదండ్రులకూ అవగాహనా కార్యక్రమాలను చేపట్టడంతోపాటు, ప్రమాదాల పర్యవసానాలను తెలుపుతూ చైతన్యం పెంచుతున్నారు. ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్రప్రభుత్వం ఈ ఏడాది సెప్టెంబర్ ఒకటిన కొత్త మోటారు వాహన చట్టాన్ని తీసుకొచ్చింది. రోడ్డు నిబంధనల అతిక్రమణలకు భారీ జరిమానాలతో పాటు శిక్షలను కూడా పెంచింది. దీనిపై కొన్ని విమర్శలున్నా ఈ చట్టం వచ్చిన తర్వాత రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గిన వాస్తవాన్ని గుర్తించాలె. పుదుచ్చేరిలో 31 శాతం, ఉత్తరాఖండ్ లో 22 శాతం, గుజరాత్‌లో 14 శాతం, బీహార్, ఉత్తరప్రదేశ్‌లో 10 శాతం ప్రమాదాలు తగ్గాయి. యూరప్ దేశాలకన్నా మన దేశంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగటానికి నిబంధనలు పాటించకపోవటం, బాధ్యతారాహిత్యమే ప్రధానకారణం. మోటారు వాహనం అతివేగాన్ని నియంత్రించి, వాహనం నడుపుతున్నవారిని హెచ్చరించే ఒక స్మార్ట్ ఎక్లిప్స్ అనే పరికరాన్ని కేరళ రాష్ట్రంలో ఈ మధ్యనే అభివృద్ధి చేశారు. పరిమితికి మించి వేగంగా వాహనం వెళ్తున్నట్లయితే వెంటనే ఈ పరికరం వాహన డ్రైవర్‌ను హెచ్చరిస్తుంది. అలాగే వాహనం ఇంజన్‌ను అది నిలిపివేస్తుంది. ఈ స్మార్ట్ ఎక్లిప్స్ అభివృద్ధి కోసం 140 కోట్ల విదేశీ పెట్టుబడులు కూడా సమకూరాయి. స్మార్ట్ ఎక్లిప్స్ కోసం వంద దేశాల నుంచి ఆర్డర్లు వచ్చాయంటే ఆ పరికరం పనివిధానం ఎంత ఉపయోగకరమో ఊహించుకోవచ్చు.

## నేడు ఉచిత నైపుణ్య శిక్షణకు ఎంపిక కార్యక్రమం

### జిల్లా ఉపాధి అధికారి జి. శ్రీనివాసరావు

శ్రీకాకుళం : నిరుద్యోగ యువతీ,యువకులకు ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమమునకు ఎంపికను 22వ తేదీన ఉదయం 10 గంటల నుండి జిల్లా ఉపాధి కార్యాలయం, శ్రీకాకుళం వద్ద నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి జి. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.

బొనంజ హ్యూమన్ రిసోర్స్ ప్రైవేటు లిమిటెడ్, విశాఖపట్నం వారు డిడియు జికెవై ప్రోగ్రాం క్రింద నిరుద్యోగ యువతీ,యువకులకు బ్యాంకింగ్ కోర్సెస్, లోన్ ప్రాసెసింగు ఆఫీసరు, లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంటు కోర్సులకు ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కోర్సులకు 18-35 సంవత్సరాల వయస్సు కలిగి, ఇంటర్మీడియెట్ లేదా ఆపైచదువులు చదివిన అభ్యర్థులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరుకావచ్చని ఆయన తెలిపారు. ఎంపికయిన అభ్యర్థులకు విశాఖపట్నం శిక్షణనిస్తారని, ఉచిత వసతి కల్పించి ,యూనిఫారం, టీచింగు మెటీరియల్ ఉచితంగా ఇస్తారని తెలపారు. కావున ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ బయోడేటా, సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు మరియు 4 పాస్పోర్టు సైజ్ ఫోటోలు తీసుకొని ఎంపిక కార్యక్రమంనకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారి తెలిపారు.

## అవినీతికి నేనెప్పుడూ దూరమే..

### ఈఎస్ఐ స్కామ్‌పై స్పందించిన అచ్చెన్నాయుడు



అమరావతి: ఏపీ ఈఎస్ఐలో స్కామ్ జరిగిందన్న ఆరోపణలపై మాజీ మంత్రి అచ్చెన్నాయుడు స్పందించారు. ప్రధాని ఆదేశాల ప్రకారమే పనులు నిర్వహించామని ఆయన పేర్కొన్నారు. నామినేషన్‌పై వర్క్ ఆర్డర్లు ఇవ్వడంలో ఎలాంటి అవినీతికి పాల్పడలేదని స్పష్టం చేశారు. తెలంగాణలో ఎలా అమలు చేశారో.. అలాగే అమలు చేశామని తెలిపారు. తాను రాసిన అధికారులకు ఇచ్చిన ఆదేశాల్లోనూ అదే విషయం ఉందన్నారు. కావాలనే తనపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి విచారణకైనా తాను సిద్ధమని అచ్చెన్నాయుడు తెలిపారు. అవినీతికి తాను ఎప్పుడూ దూరమేనని.. రికార్డులను పరిశీలించి చర్యలు తీసుకోవచ్చన్నారు. తాను అవినీతికి పాల్పడ్డానని ప్రచారం చేడయం సరైంది కాదన్నారు. ఆనాటి రికార్డులన్ని తన దగ్గర ఉన్నాయన్నారు. ఈఎస్ఐ స్కాంపై మాజీమంత్రి అచ్చెన్నాయుడు స్పందించారు. తాను తప్పు చేయలేదని, చేయబోనని స్పష్టంచేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకే టెలీ హెల్త్ సర్వీసెస్‌కు నామినేషన్ పద్ధతిలో కేటాయించాలని తాను లేఖ రాసినట్టు వివరించారు. మిగతా రాష్ట్రాల ఏ విధానాలు అవలంబి ంచాయో అలా వ్యవహరించాలని సూచించానని తెలిపారు. కానీ కొందరు పనిగట్టుకొని తనపై అసత్య ప్రచారం చేస్తున్నారని, ఇది సరికాదని మండిపడ్డారు అచ్చెన్నాయుడు లేఖ తెలంగాణలో మాదిరిగానే ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఈఎస్ఐ స్కాం జరిగిందని విజిలెన్స్ విభాగం వెలుగులోకి తీసుకొచ్చింది. అప్పటి కార్మిక శాఖమంత్రి అచ్చెన్నాయుడు లేఖతో అధికారులు టెలీ హెల్త్ సర్వీసెస్‌కు నామినేషన్ పద్ధతిలో మందులు కేటాయించారని.. దీంతో రూ.150 కోట్ల వరకు ప్రజాధనం దుర్వినియోగం జరిగిందని అధికారులు పేర్కొన్నారు. విజిలెన్స్ శాఖ రిపోర్ట్‌తో ఏపీ రాజకీయాల్లో ప్రకంపనాలు రేగాయి. దీంతో మాజీమంత్రి అచ్చెన్నాయుడు మీడియా ముందుకు వచ్చి అప్పట్లో జరిగిన విషయాలను వివరించారు.

మోడీ ఆదేశంతో.. మెడికల్ కొనుగోళ్లను టెండర్ పద్ధతిలో కొనుగోలు చేయాల్సి ఉండగా.. టెలీ హెల్త్ సర్వీసెస్‌కు నామినేషన్ పద్ధతిలో కట్టబెట్టారు. నామినేషన్ పద్ధతి, ఆర్డర్ ఇచ్చారని అచ్చెన్నాయుడు పేరును విజిలెన్స్ శాఖ బయటపెట్టింది. 2016 నుంచి 1027 ఏప్రిల్ వరకు తాను కార్మిక శాఖ మంత్రిగా పనిచేశానని అచ్చెన్నాయుడు తెలిపారు. 2016 డిసెంబర్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్నిరాష్ట్రాల మంత్రులు, ప్రధాన కార్యదర్శులతో సమావేశం నిర్వహించారని గుర్తుచేశారు. భేటీలో టెలీ హెల్త్ సర్వీసెస్‌కు నామినేషన్ పద్ధతిలో మందులు ఇవ్వాలని సూచించారని తెలిపారు. కేంద్రం నుంచి లేఖ.. ప్రధానితో భేటీ తర్వాత కేంద్రప్రభుత్వం నుంచి ఆదేశాలు కూడా వచ్చాయని అచ్చెన్నాయుడు తెలిపారు. అన్ని రాష్ట్రాల కార్మిక శాఖ, ప్రిన్సిపల్ సెక్రటరీలకు లేఖ రాశారని చెప్పారు. అందులో కూడా టెలీ హెల్త్ సర్వీసెస్‌కు నామినేషన్ పద్ధతిలో మందులు కేటాయించాలని ఆదేశించారని వెల్లడించారు. తర్వాత రివ్యూ మీటింగ్ నిర్వహించి.. సమావేశంలో నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈ మేరకు తీర్మానం కూడా రాశామని చెప్పారు. టెలీ హెల్త్ సర్వీసెస్ నామినేషన్ పద్ధతిలో మరే రాష్ట్రంలో అమలు చేస్తున్నారా అని అధికారులను అడిగానని.. వారు తెలంగాణలో అమలు చేస్తున్నారని సమాధానం ఇచ్చారన్నారు. అయితే తెలంగాణలో ఏ విధానాలు అవలంభిస్తున్నారో ఏపీలో కూడా అలానే వ్యవహరించాలని లేఖ రాశానని స్పష్టంచేశారు.

**దుష్ప్రచారం తగదు..**

కొన్ని మీడియా సంస్థలు అవినీతి జరిగిందని తనపై దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. తాను ఇప్పుడు, ఎప్పుడూ అవినీతి చేయబోనని స్పష్టంచేశారు. ఇంజెక్షన్, మాత్ర ఇవ్వాలని కూడా ఎవరికీ చెప్పలేదని పేర్కొన్నారు. ఇదివరకు జరిగిన కొనుగోళ్లకు సంబంధించి కూడా టెండర్ల ద్వారానే మందలు కొనుగోలు, వైద్య పరికరాలు కొనుగోలు చేయాలని సూచించానని పేర్కొన్నారు.

## విశాఖలో అదృశ్యం.. బెంగళూరులో ప్రత్యక్షం!

విశాఖపట్నం: విశాఖలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు యువతుల అదృశ్యం కేసును పోలీసులు ఛేదించారు . అదృశ్యమైన యువతులు బెంగళూరులో ఉన్నట్లు విశాఖ పోలీసులు గుర్తించారు. యువతుల అదృశ్యంపై మూడు బృందాలను పోలీసులు ఏర్పాటు చేసి విచారణ చేపట్టారు. యువతుల ఆచూకీ లభించడంతో వారిని విశాఖ తీసుకొస్తున్నారు. ఈ నెల 17న ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు యువతులు అదృశ్యం కావడం విశాఖలో కలకలం రేపింది. తాము చనిపోతున్నామని .. వెతకవద్దంటూ తల్లి మొబైల్‌కు వారు మెసేజ్ పంపారు. దీంతో తీవ్ర ఆందోళనకు గురైన యువతుల తల్లిదండ్రులు విశాఖలోని ద్వారకానగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు . దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు మూడు బృందాలను ఏర్పాటు చేసి విచారణ చేపట్టారు. ఈ క్రమంలో యువతులు బెంగళూరులో ఉన్నట్లు గుర్తించారు. అయితే వారు ఇంటి నుంచి ఎందుకు వెళ్లిపోయారు? చనిపోతున్నామని తల్లికి ఎందుకు మెసేజ్ పంపారనే విషయాలు తెలియాల్సి ఉంది.

## తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి (ఫిబ్రవరి 22)

హిందూ ముస్లింల పటిష్ట ఐక్యతకు భంగం చేయతలపెట్టిన బ్రిటీష్ వారి కుటిల నీతిని పత్రికల ద్వారా ప్రజలను చైతన్య పరచి భారతీయుల సమైక్యతను కాపాడిన మహా మనిషి మౌలానా అబుల్ కలాం ఫిబ్రవరి 22, 1958 న మరణించారు. 16 వ ఏటనే లిసానస్ సిధిక్ ( సత్యవాణి ) 1912 లో ఆల్ హిలాల్ (చంద్రలేఖ) పత్రికలను స్థాపించారు. దేశానికి ఆయన చేసిన సేవలకు గాను అత్యున్నత పురస్కారమైన 'భారత రత్న' ను ప్రభుత్వం అందించింది.

## భక్తులతో పోటెత్తిన శ్రీ దుర్గాలమ్మ ఆలయం



మహాశివరాత్రి సందర్భంగా పూర్ణామార్కెట్ సమీపంలోని శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయం భక్తులతో పోటెత్తింది. శుక్రవారం ఉదయం నుండి భక్తులు బారులు దీరి శ్రీ అమ్మవారిని దర్శించుకున్నారు. భవానీ మతాలు తల పై పసుపు నీళ్ల బిందెలు పెట్టుకొని ఊరేగింపు గా ఆలయానికి విచ్చేసి అమ్మవారిఉత్సవ విగ్రహంకు అభిసేఖించారు. వీఎమ్ఆర్డీఏ చైర్మన్ శ్రీ ద్రోణంరాజు శ్రీనివాసరావు మరియు ఎమ్ఎల్ఏ శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్ లు అమ్మవారిని దర్శించుకున్నారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు అన్ని సదుపాయాలు కల్పించి నట్లు ఆలయ ఈవో కే. శిరీష తెలిపారు. ఉత్సవాలు ఘనంగా జరుగు తున్నాయని ఏర్పాట్లు బాగున్నాయని శ్రీ ద్రోణంరాజు శ్రీనివాసరావు పేర్కొనగా, ఈ ఏడాది ఉత్సవాలకు కొత్త కళ వచ్చిందని శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. శ్రీ అమ్మవారి జాతర ఉత్సవాలు శనివారం జరుగుతాయని ఈవో శిరీష చెప్పారు.



## పంచాంగం

| మాసం : మాఘ; తిథి : చతుర్దశి సా.6.28; శ్రవణం ఉ.11.11; ప.వ.3.28ల 5.11. | శనివారం 22-02-2020 |
| --- | --- |

**మేషం** : మీ వాగ్ధాటి, నిజాయితీలు ఎదుటివారిని ఆకట్టు కుంటాయి. స్త్రీల ఆరోగ్యంలో మెళకువ అవసరం. ఆత్మీయులకు విలువైన కాను కలు అంద జేస్తారు. ఉద్యోగస్తులు విశ్రాంతికై చేయు యత్నాలు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదు. **వృషభం** : దీర్ఘకాలికంగా ఆగిపోయిన ధనం చేతికి వస్తుంది. లక్ష్య సాధనపై దృష్టి పెట్టడానికి సరైన సమయం. స్థిరాస్తుల అభివృద్ధి, కొనుగోలు యత్నాల విషయాలలో పునరాలోచన అవసరం. **మిధునం** : ఆర్థిక పరిస్థితి నిరాశ పరుస్తుంది. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. బంధు మిత్రుల నుంచి విమర్శలు ఎదుర్కొంటారు. ఫైనాన్సు, చిట్‌ఫండ్ రంగాల వారికి ఖాతాదారుల నుంచి ఒత్తిడి, చికాకులు ఎదుర్కొంటారు. స్త్రీలు షాపింగ్ వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. **కర్కాటకం** : ఆర్థిక వ్యవహారాలు నిరుత్సాహకరంగా ఉంటాయి. రాజకీయ కళా రంగాల వారికి విదేశీ పర్యటనలు అనుకూలిస్తాయి. ప్రముఖుల కలయికతో ఒక వ్యవహారం సానుకూలం అవు తుంది. కాంట్రాక్టులు దక్కుతాయి. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగలకు ఇంటర్వ్యూలలో మెళుకవ అవసరం. ఖర్చులు అధిక మవుతాయి. **సింహం** :ఆత్మీయుల మధ్య కానుకలు పరస్పరం ఇచ్చి పుచ్చుకుంటారు. నూతన వ్యాపారాలలో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. అవగాహన లేని విషయాలకు దూరంగా ఉంటే మంచిది. దంపతుల మధ్య కొత్తకొత్త విషయాలు చర్చకు వస్తాయి. ఖర్చులు అధికం అయినా ప్రయో జనకంగా ఉంటాయి. స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధికమవుతాయి. **కన్య** : నిరుద్యోగులు ఇంటర్వ్యూల్లో రాణిస్తారు. మీ శ్రమకు తగిన గుర్తింపు, ప్రతిఫలం లభిస్తాయి. మీ మాటకు ఇంటా బయటా ఆదరణ పెరుగు తుంది. చేపట్టిన పనుల్లో స్వల్ప ఆటం కాలు ఎదుర్కొంటారు. మీ వాహనం ఇతరులకిచ్చి ఇబ్బందు లెదుర్కొంటారు. **తుల** : నూతన పరిచయాలు, సంబంధ బాంధవ్యాలు మీ పురోభివృద్ధికి ఎంతగానో సహకరిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో మెళకువ అవసరం. నిరుద్యోగులకు అశాజనకం. **వృశ్చికం** :స్త్రీలు పని దృష్ట్యా ఒత్తిడి, చికాకులకు ఎదుర్కొంటారు. ఏ విషయంపై అయినా స్పందించే ముందు పరిణామాలు ఎలా ఉంటాయో మరొక్కసారి ఆలోచించండి.

## విశాఖ డిఫెన్స్ అకాడమీలో ఉద్రిక్తత

**-విధ్యార్థులనుంచి లక్షలలో ఫీజులు వసూలు -కనీస వసతులు కల్పించని యాజమాన్యం**
**-ఒక ప్రవేటు అపార్ట్‌మెంట్‌లో భోధన -వసతులు అడిగినందుకు విధ్యార్థులను బందించిన యాజమాన్యం**
**-న్యాయం చేయాలంటూ విద్యార్థులు ధర్నా నిరసన -రంగంలోకి దిగిన పోలీసులు**

గాజువాక: తెదేపా విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్‌కు చెందిన విశాఖ డిఫెన్స్ అకాడమీలో శుక్రవారం ఉద్రిక్తత నెలకొంది. అధిక ఫీజులు వసూలు చేసిన యాజమాన్యం కనీస వసతులు కల్పించకపోవడంపై నిలదీసినందుకు విధ్యార్థులను ఒక రూంలో యాజమాన్యం బందించిన వైనం. దీంతో ఆందోళన చెందిన విద్యార్థులు కళాశాల వద్ద ఆందోళన బాట పట్టారు. ధర్నా నిరసన కార్యక్రమం చేపట్టారు. వివరాలలలోకి వెళితే... గాజువాక ప్రధాన రహదారికి సమీపంలో తెదేపా ఎమ్మెల్యే వాసుపల్లి గణేశ్‌కుమార్‌కు చెందిన విశాఖ డిఫెన్స్ అకాడమీ ఉద్యోగాలు గ్యారంటీ అంటూ అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యాబోధన చేస్తుంది. అయితే చేరిన విధ్యార్థులకు కనీస వసతులు కల్పించకుండా యాజమాన్యం కక్షసాధింపు దోరణిలో వ్యవహరించడమే కాకుండా ఏకంగా ఒక రూంలో కొంతమంది విద్యాయర్థులను బందించడంపై విధ్యార్థులు ఆగ్రహాం వ్యక్తం చేసారు. విధ్యార్థులనుంచి సుమారు రూ.60లక్షల వసూలు చేసారని, ఒక ఆటస్థలం, హర్షైడింగ్ సరైన భోజన వసతులు లేవని అడిగినందుకు ఏ.ఓ. బాస్కరరావు తమపై జులుం ప్రదర్శిస్తున్నట్లు విద్యార్థులు ఆవేదనలను వ్యక్తం చేసారు. తమ తల్లిదండ్రులకు చెబితే బెదరింపులకు పాల్పడుతున్నట్లు వాపోయారు. దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులు అడిగితే పిల్లల సర్టిఫికెట్స్ మావద్ద ఉన్నాయని మాపై ఫిర్యాదులు చేస్తే మీకే ఇబ్బందని తల్లిదండ్రులను బెదరించినట్లు విద్యార్థులు తెలిపారు. తమకు న్యాయం చేయాలంటూ ధర్నా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. అయితే విషయం ఒక్కసారి బయటకు రావడంతో కలకలం రేగింది. స్థానిక వైకాపా మహిళా నేతలు యువశ్రీ, పల్లా చినతల్లి, రోజారాణి, కళాశాలకు చేరుకొని యాజమాన్యాన్ని నిలదీసారు. కళాకళాశాల అధిపతే కాకుండా ఒక ఎమ్మెల్యేగా ఉంటున్న వాసుపల్లి గణేశ్ కుమార్ పిల్లల జీవితాలతో ఆటలాడుకోవడం దారుణ మని, యాజమాన్యం తీరుపై మండి పడ్డారు. కనీస అనుమతులు లేకుండా, వసతులు కల్పించకుండా బహుళ అంతస్తులో కళాశాలను నిర్వహించడం చట్టరీత్యా నేరమని, దీనిపై యాజమాన్యం, అధిపతి వాసుపల్లి గణేశ్‌కుమార్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

అయితే విషయం పోలీసులకు చేరడంతో కళాశాలకు చేరుకున్న గాజువాక పోలీసులు విద్యార్థుల నుంచి వివరాలను సేకరించారు. కళాశాల యాజమాన్యం అనుసరిస్తున్న విధానాలపై ధర్యాప్తు చేస్తామని, చట్టపరమైన చర్యలు తీసు కుంటామని గాజువాక సి.ఐ. సూరి నాయుడు తెలిపారు.







## బాదంగీర్ సాయికి డా.వెలగా వెంకటప్పయ్య స్మారక పురస్కారం



విశాఖపట్నం : సొసైటీ ఫర్ ప్రమోషన్ ఆఫ్ పబ్లిక్ లైబ్రరీస్ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 23-02-2020 (ఆదివారం) విశాఖ పౌరగ్రంథాలయం, ద్వారకానగర్ నందు ఉదయం 10.00 గం॥లకు బాదంగీర్ సాయి (ఎ.వి.వి.ఎస్.మూర్తి)కి డా॥వెలగా వెంకటప్పయ్య స్మారక పురస్కారం ప్రదానం చేయనున్నారు. బాదంగీర్‌సాయి నాటకరంగానికి విశేష సేవలందిస్తూ భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా 8వేల నాటక పుస్తకాలతో రంగసాయి నాటక గ్రంథాలయం నెలకొల్పిన ప్రత్యేకమైన వ్యక్తిగా గుర్తించి ఈ పురస్కారం అందచేయనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయనగరం జిల్లా పార్వతీపురానికి చెందిన జట్టు ఆశ్రమం వ్యవస్థాపకులు డా॥ డొల్లు పారినాయుడు, ఆత్మీయ అతిథులుగా జిల్లా గ్రంథాలయం కార్యదర్శి ఎన్.రాధిక, ప్రత్యేక అతిథులుగా ఆర్.వి.గోపాలరావు, సంస్థ చైర్మన్ పి.ఎల్.కె.మూర్తి, వెలగా వెంకటప్పయ్య గారి కుమారుడు వెలగా హరిసర్వోత్తమ రావు, వి.పైడిరాజు, పి.వి.ఆర్.కె.రావు, పి.ఎస్.ఎన్.మూర్తి పాల్గొంటారు.ఈ సందర్భంగా సొసైటీ ఫర్ ప్రమోషన్ ఆఫ్ పబ్లిక్ లైబ్రరీస్ సంస్థ వారికి పురస్కార గ్రహీత బాదంగీర్ సాయి పత్రికా ముఖంగా కృతజ్ఞలు తెలియజేశారు.

## విద్యాసారధి ఉపకార వేతనాలకు ప్రశాంతి పాలిటెక్నిక్ విద్యార్థులు ఎంపిక



అచ్యుతాపురం : స్థానిక ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన విద్యార్థినిలు విద్యా సారధి ఉపకారవేతనాలుకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ కె శ్రీనువాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు .కళాశాలలో ప్రథమ , ద్వితీయ సంవత్సరం చదువుతున్న లాలం భువనేశ్వరి , బి వి వి మేఘన టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ వారు వివిద విభాగాలలో ప్రవేశపెట్టిన ఉపకార వేతనాలుకు ఎంపికైనట్లు తెలిపారు . విద్యార్థినిలకు సంవత్సరానికి రూ. 20000 అందిస్తారన్నారు . దేశ వ్యాప్తంగా అధిక సంఖ్యలో పాల్గొన్న విద్యార్థులలో తమ కళాశాల విద్యార్థినిలు ప్రతిభ కనబరచడం పట్ల కళాశాల చైర్మన్ ధర్మిరెడ్డి ప్రసాద్ హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థినిలను అభినందించారు.

### లక్మే ఫ్యాషన్ వీక్‌లోడిజైనర్ మృణాళిని కలెక్షన్స్ ప్రదర్శన

హైదరాబాద్ : ప్రతిభావంతురాలైన డిజైనర్ మ ృణాలినిరావు తన ప్రత్యేకమైన ఎస్ఎస్ 20 కలెక్షన్ 'ఉత్పాలా'ను ఇటీవల నిర్వహించిన లాక్మే ఫ్యాషన్ వీక్‌లో ప్రదర్శించారు. సొగసైన, మనోహరమైన సమకాలీన భారతీయ దుస్తులు ఇందులో ప్రదర్శించారు. డిజైనర్ మ ృణాలిని తన తాజా సేకరణ ఉత్పాలాను సమర్పించారు.


**IN THE HON'BLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, AT : BHIMUNIPATNAM**

**I.A.632/2018 in O.S. 153/2018**

**Between :**

**Muggu Bavaji & 3 others ...Petitioners/Plaintiffs**

**And**

**Muggu Ganesh & 5 others**

**...Respondents/Defendants**

**NOTICE**

**To,**

**RESPONDENTS :**

**R-1**: Muggu Jemini Ganesh, S/o. late Varahalu, Hindu, aged about 47years, R/at D.No.56-19-99, N.A.D. Visakhapatnam


**R-2** : Muggu Satyanarayana, S/o. late Varahalu, Hindu, aged about 60 years, Steel Plant Employee R/at D.No.56-19-99, N.A.D. Visakhapatnam.

Please take notice that the above named petitioners/plaintiff has instituted the above I.A against you seeking interim injunction and the I.A stands posted to **24-02-2020** for your appearance. Therefore you are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **24-02-2020 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which matter will be heard and determined in your absence, exparte as per law.

**(By Order of the Hon'ble Court)**

**TULLI SRINIVASA RAO,**
**Advocate**
**Pendurthi,**
**Visakhapatnam.**
**Cell : 9440334723**


# అమూల్యకు నక్సలైట్లతో సంబంధాలున్నాయి



బెంగుళూరు : పౌరసత్వ నిరసన కార్యక్రమంలో పాకిస్తాన్ జిందాబాద్ నినాదాలు చేసిన అమూల్యకు నక్సలైట్లతో సంబంధాలు ఉన్నాయని కర్ణాటక ముఖ్యమంత్రి బీఎస్ యడియూరప్ప ఆరోపించారు. విచారణ అనంతరం యువతికి శిక్ష తప్పదని హెచ్చరించారు. అమూల్య వంటి యువతను తప్పుదోవ పట్టిస్తున్న వారికి కూడా కఠిన శిక్ష తప్పదని అన్నారు. ఆమె వెనుక ఎవరెవరున్నారో వెల్లడవుతుందని, తీవ్రవాదాన్ని పెంచి పోషించే సంస్థలకు తగిన బుద్ధి చెబుతామని అన్నారు. ఆయన బెంగుళూరులో మీడియాతో మాట్లాడుతూ.. యువతి ప్రవర్తనపై ఆమె తండ్రే ఆగ్రహంగా ఉన్నాడు. ఆమెకు తగిన శిక్ష పడాలని, బెయిల్ కూడా రాకుండా చేయండని అన్నాడు. తనను రక్షించేందుకు ఎలాంటి ప్రయత్నం చేయనని చెప్తున్నాడు. ఆ యువతికి నక్సలైట్లతో సంబంధాలు ఉన్నాయనేందుకు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయిఅని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఇక బెంగుళూరు ఫ్రీడంపార్క్‌లో జరిగిన పౌరసత్వ సవరణ చట్టం నిరసన కార్యక్రమంలో అమూల్య లియోన్ అనే యువతి పాకిస్తాన్ జిందాబాద్ అంటూ నినాదాలు చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఆమెపై దేశద్రోహం కేసు నమోదైంది. అమూల్యను 14 రోజుల పాటు జ్యుడిషియల్ కస్టడీకి తీసుకోవాల్సిందిగా న్యాయమూర్తి ఆదేశించారు. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ సహా పలువురు ఈ ర్యాలీకి హాజరయ్యారు.

## యువత పెడదారి పట్టకుండా ఆటలపై దృష్టి సారించాలి

### నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్



విజేతలకు బహుమతులు అందజేస్తున్న నర్సీపట్నం ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం : కొత్తమల్లంపేట గ్రామంలో జిల్లా స్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు సంబంధించిన గ్రామంలోని చదువుకొని హైదరాబాద్‌లో స్థిరపడిన ఒక ఉద్యోగి ఆర్థిక సహాయం చేశారు. ఈ ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన సభలో గొలుగొండ మండల నాయకులు హాజరై ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్‌ను ఆహ్వానించి బహుమతి ప్రధానోత్సవం చేయించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్పై నారాయణరావు, ఇతర అధికారులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గన్నారు. కార్యక్రమాన్ని కోలా హలంగా చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పండుగలు అంటే కేవలం రికార్డింగ్ డ్యాన్సులు మాత్రమే కాదని, యువత ఐక్యతగా మెలిగి గ్రామానికి ఆదర్శంగా నిలవాలని, గొలుగొండ మండలం లోనే కొత్తమల్లంపేట ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పోలిరెడ్డి రాజుబాబు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు కంటి పరీక్షలు

నాతవరం : మండల కేంద్రంలో నాతవరంలో వైయస్సార్ కంటి వెలుగు శిబిరంలో వృద్ధులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని ఆప్తాలిమిక్ అధికారి రమణబాబు తెలిపారు. 60 ఏళ్లు దాటిన ప్రతీ ఒక్కరికి ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తా మన్నారు.

# ఇగ్నోలో మాతృభాషా దినోత్సవం

### ఇగ్నో కార్యాలయంలో చిత్రమాలిక ప్రదర్శన



విశాఖపట్నం : ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం, విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రం ఈ నెల 21న అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఒక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రాంతీయ కేంద్ర సంచాలకులు డా.ఎస్.రాజారావు మాట్లాడుతూ వ్యక్తి పెరుగుదలలో, వ్యక్తిత్వ వికాసంలో, సామాజిక అభివృద్ధిలో మాతృభాష ఎంతో ప్రముఖమైన పాత్ర వహిస్తుందని, ఎన్నో వందల వేల సంవత్సరాలుగా సమాజాలు సాధించుకున్న ప్రగతి, సంస్కృతి, సంప్రదాయాలు ఆయా సమాజాల మాతృభాష ద్వారానే తరువాతి తరాలకు చేరువ అవుతాయని, ఆ భాషని సంరక్షించుకోవడంద్వారా మనకి మనమే మేలు చేసుకున్న వారమవుతామని అన్నారు. సహాయ ప్రాంతీయ సంచాలకులు డా. గోనిపాటి ధర్మారావు మాట్లాడుతూ భాష కేవలం ఒక ప్రాథమిక పాఠశాలలో చదివే మాధ్యమం మాత్రమే కాదని, మానవ సాంఘిక జీవనంలోని అనేక కార్య కలాపాలు, పాలన, చట్టాలు, న్యాయాలు, కళలు, ఇలా పెక్కు రంగాలలో తప్పనిసరిగా ఉపయోగించాల్సిన ముఖ్యమైన అంశమని ఆ విధంగానే భాషని పరిరక్షించుకోగలమని అన్నారు. ఈ సందర్భంగా మాతృభాష ఆవశ్యకతను వివరించే పలువురు ప్రముఖుల వాక్యాలతో ఒక చిత్రమాలికను ప్రదర్శనగా ఉంచారు. ఈ కార్యక్రమంలో సహాయ రిజిస్ట్రారు ఎ.లక్ష్మీపతిరావు, ఇతర ఇగ్నో ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రి పర్వదినాన శ్రీ విజయ దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు



విశాఖపట్నం : గాజువాక నియోజకవర్గం 51వ వార్డు పెదగంట్యాడ కండిపిల్లి వారి వీధిలో వెలసియున్న శ్రీ విజయ దుర్గ ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారికి వేకువజాము నుంచి రుద్రాభిషేకం. పాలాభిషేకం కుంకుమ అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ పూజా కార్య క్రమంలో మహిళలు ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు. అనంతరం శ్రీ విజయ దుర్గ ఆలయం నుంచి పెద గంట్యాడ గ్రామ దేవత శ్రీ కుశీచు మాంబ అమ్మవారికి పలు రకాల పిండి వంటలుతో అమ్మవారికి సారి ఉదయం 11 గంటలకు ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సమర్పించడం జరుగుతుంది తదుపరి సాయంత్రం ఆరున్నర గంటల నుండి 108 అఖండజ్యోతి లతో ఊరేగింపు కార్యక్రమం జరుగుతుంది. మరదలా రాత్రి 10 గంటలకు శ్రీ విజయ దుర్గ ఆలయ ప్రాగణంలో అగ్గి గుండం ప్రదర్శన జరగ బడుతుంది ఆలయ కమిటీ పెద్దలు సభ్యులు తెలియజేశారు.. ఆలయ కమిటీ సభ్యులు . తెప్పల దుర్యోధన లక్ష్మి. వాసంశెట్టి వెంకటేశ్వరరావు. సిహెచ్ తమ్మారెడ్డి. పి త్రినాథ్ రావు. పి సోమిరెడ్డి. కె వెంకటరమణ (పెద్ద ). ఎస్ రాంబాబు. కడవల రమణ. బి శంకర్ రావు. కె వెంకటరమణ (వడ్డీలు) కె రమణ. కె జోగారావు. కె గురుమూర్తి. కె సురేష్. నాగల అప్పారావు .కె అప్పారావు. కె సత్య రావు. కె సత్యనారాయణ. బత్తిన రాము. తదితరులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ వాలంటీర్లు బాధ్యతగా పనిచేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి



అనంతగిరి : మండలంలో గల మారు మూల పంచాయతీ రొంపల్లి పంచాయతీని అనంతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి, యు, కూర్మారావు, సందర్శించి గ్రామంలో జరుగు తున్న అభివృద్ధి కార్యక్రమాలు పైఆరా తీసారు గ్రామ వాంటీర్లకు తగు సూచనలు చేశారు. అనంతగిరి మండల కేంద్రం నుంచి రొంపల్లి పంచాయతీ కు రావాలంటే 125కిలో మీటర్ల దూరం ఉందని గిరిజనులకు మండలకేంద్రనకు రావాలంటే చాలా వ్యయ ప్రయాసలు ప డవలసి ఉంటుందని స్థానికుప్రజలు ఆయనకు తెలిపారు. గ్రామ వాలంటీర్ల ద్వారా అన్ని కార్యక్రమాలు చేసుకోవచ్చని ఆఉద్దేశ్యంతోనే ప్రభుత్వం వాలంటరీ వ్యవస్థను ప్రవేశం పెట్టిందని ఆయన తెలిపారు ప్రజలకు ఆయన తెలిపారు,

## దళితులు భూములు లాక్కొని ఇళ్ల స్థలాలు ఇస్తామనడం అన్యాయం



భూములను పరిశీలిస్తున్న దృశ్యం

కోటవురట్ల : దళితులు భూములు లాక్కొని ఇళ్ల స్థలాలు ఇస్తామనడం అన్యాయమని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.అప్పలరాజు అన్నారు. శుక్రవారం బాధితులతో కలిసి ఆ భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోటవురట్ల మండలం రామచంద్ర పాలెం గ్రామంలో సర్వే నెంబరు 429లో రెండు ఎకరాల బంజరు భూమిని కొమ్ము కొండమ్మ అనే దళిత సామాజిక తరగతికి చెందిన నిరుపేద గత 35 సంవత్సరాల నుండి జీడిమామిడి తోట వేసుకొని వచ్చి ఫలసాయంతో కుటుంబాన్ని పోషించుకుంటు న్నారన్నారు. కోటవురట్ల రెవెన్యూ అధికారులు అక్కడ పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ చెప్పి ఆభూమి సాగు చేసుకుంటున్న కాము కొండమ్మకి ఏ విధంగా తెలియజేయకుండా జీడిమామిడి తోటను అక్రమంగా, దౌర్జన్యంగా తొలగించి కలప కూడా పట్టుకొని వెళ్లిపోవడం జరిగిందన్నారు. రెవెన్యూ అధికారులు 2013 భూసేకరణ చట్టాన్ని పూర్తిగా ఉల్లంఘించి దౌర్జన్యంగా అక్రమంగా దళితులు భూముల్లోకి చొరబడి జీడి తోటలు తొలగించి ప్లాట్లు వేయడం అన్యాయమన్నారు. ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి దళితులు భూములే దొరికాయా అని ప్రశ్నించారు. గ్రామానికి మూడు కిలో మీటర్ల దూరంలో చుట్టు కొండలు ఉండి నివాసం ఉండటానికి ఎటువంటి సౌకర్యాలు లేని ఈ భూమి నివాసం ఉండటానికి ఏ విధంగా ఉపయోగపడతాయన్నారు. అధికార్లు ఇక్కడే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని భావిస్తే 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. 2013 చట్టాన్ని ఉల్లంఘించి రెవెన్యూ అధికార్లు చేస్తున్నారన్నారు. దీనిని వెంటనే విరమించుకోవాలని లేనిపక్షంలో దళితులందర్ని పేదలందరిని సమీకరించి పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి.వెంకటస్వామి, సిపిఎం మండల కన్వీనర్ జి.డేవిడ్‌రాజ్ పాల్గొన్నారు.


**IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM**

**O.S 185/2019**

Between

Chintalapudi Chakradhar and another ...Plaintiffs

And

Bandaru Narayana Murthy ...Defendant

**NOTICE**

**To**

**Bandaru Narayana Murthy**
**S/o late Bandaru Venkateswara Rao,**
**aged 51 years, D No: 1-79-18, Plot No:194,**
**Sector-3, Near Little Angels' School, MVP Colony**
**Visakhapatnam-530 017**

Please take notice that the above Suit/matter/case was filed by the plaintiffs against you. The above Honourable Court ordered notice for your appearance on **19-3-2020 at 10.30 am.** before the said Court and if you failed to appear, the matter will be heard and decided in your absence.

**Ch.Venkatewara Rao, Ch.V.S.N. Murthy &**
**Ch.Sai Jaishankar**
**Advocates**
**Chunduru Street, VUDA Layout, Kapuluppada-531 163**
**Bheemunipatnam Mandal Visakhapatnam District.**
**Cell 9849331663, 9885182515 & 9866271545**



**IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM**

**IA 330/2019 in O.S 185 /2019**

Between

Chintalapudi Chakradhar and another

...Petitioners/Plaintiffs

And

Bandaru Narayana Murthy

...Respondent/Defendant

To

**Bandaru Narayana Murthy**
**S/o late Bandaru Venkateswara Rao**
**aged 51 years, D No:1-79-18. Plot No.194**
**Sector-3, Near Little Angels' School, MVP Colony,**
**Visakhapatnam-530 017**

Please take notice that the above Petition was filed by the Petitioners against you. The above Honourable Court ordered notice for your appearance on **19-03-2020 at 10.30 a.m.** before the said Court and if you failed to appear, the matter will be heard and decided in your absence.

**Ch.Venkatewara Rao, Ch.V.S.N. Murthy &**
**Ch.Sai Jaishankar**
**Advocates**
**Chunduru Street, VUDA Layout, Kapuluppada-531 163**
**Bheemunipatnam Mandal Visakhapatnam District.**
**Cell 9849331663, 9885182515 & 9866271545**


**గ్రేటర్ విశాఖ, దొండపర్తి ఎరుకుమాంబ అమ్మ వారి ఆలయంలో మహా శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలో పాల్గొన్న విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు మరియు విశాఖ టీడీపీ అర్బన్ జిల్లా అధ్యక్షులు వాసుపల్లి గణేష్ కుమార్ 15వవార్డు అధ్యక్షులు అల్లూరి సత్యనారాయణరెడ్డి తదితరులు**



# పోలీస్ ఇ-చలానాలు వెంటనే రద్దు చేయాలి

**- జి.వామనమూర్తి డిమాండ్**



విశాఖపట్నం : ఆటోలకు పోలీస్‌వారు ఇస్తున్న ఇ-చలానాలను వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ శుక్రవారం టర్నర్ చౌల్ట్రీ జంక్షన్ వద్ద నిరసన ధర్నా జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎ.పి.ఆటో డ్రైవర్స్ & వర్కర్స్ ఫెడరేషన్ ఎ.ఐ.టి.యు.సి. నగర గౌరవాధ్యక్షులు జి.వామనమూర్తి మాట్లాడుతూ ఆటోలకు ఫోటోలు తీసి భారీఎత్తున జరిమానాలు విధిస్తూ పోలీసు వారు ఇస్తున్న ఇ-చలానాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజాగ్రహానికి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. నగరంలో పార్కింగ్ స్థలాలు ఇవ్వకుండ ఆటోలు, మోటారు సైకిళ్లు, ఇతర వాహనదారులు బండి బ్రేక్ వేస్తే ఫోటోలు తీసి వేల రూపాయలు జరిమానాలు విధించి వాహనదారుల జేబులు కొడుతున్న ట్రాఫిక్ పోలీస్ చర్యలను ప్రజలు వాహనదారులు త్రిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. విశాఖలో అత్యంత ప్రమాదకరంగా ఉన్న రోడ్లను పక్కాగా వేయించడంలోనూ విఫలమైన పోలీస్ అధికారులకు వాహనాలకు ఫోటోలు తీసి జరిమానాలు వేసే అధికారం ఎవరు ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. పబ్లిక్ వాహనాలు, నిబంధనలను ఉల్లం ఘిస్తున్నారని ఫోటోలు తీసి ఇ-చలానాలను ఇస్తున్న పోలీస్ శాఖలో హెల్మెట్లు లేకుండా మోటారు సైకిళ్లను నడుపుతూ పోలీసు జీపులు రక్షక వాహనాల డ్రైవర్లకు సీటు బెల్టులు లేకుండ వాహనాలు నడుపుతూ చట్టాన్ని ఉల్లంఘించినవారిపై ఏం చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలని పోలీస్ అధికారులను కోరారు. విశాఖ నగరంలో పెరుగుతున్న వాహనాలు అనుగుణంగా పార్కింగ్ స్థలాలు కేటాయించకుండా బండి ఆపితే నో పార్కింగ్, డేంజరస్ పార్కింగ్ పేరుతో ఫోటోలు తీసి ఇ-చలానాలు ఇచ్చి వేల రూపాయలు జరిమానాలు వేసి వాహనదారులను భయాందోళనలకు గురి చేస్తున్న పోలీస్ శాఖ చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఇ-చలానాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్.ఎడి.కొత్త రోడ్డు, బుచ్చిరాజు పాలెం, గోపాలపట్నం, వేపగుంట వరకు నగరంలో ఆర్& బి జంక్షన్ మాధవధార ప్రాంతాల్లో పెద్ద పెద్ద గోతులు తవ్వేసి సంవత్సరం కావస్తున్నా నేటికీ అవి పక్కాగా వేయకపోవడంతో జరుగుతున్న ప్రమాదాలకు పోలీసులు, జీవీఎంసి అధికారులు ఏం సమాధానం చెబుతారో ప్రజలు ప్రశ్నించాలన్నారు. ప్రమాదకరంగా ఉన్న రోడ్లను పక్కాగా వేయమంటే ప్యాచీలతో స్పీడ్ బ్రేకర్లలాగా వేసి వాహనాల మరమ్మతులకు కారణమవుతున్న ప్రజలనుండి ముక్కు పిండి పన్నులు వసూళ్లు చేస్తున్న జివిఎంసికి వేల రూపాయలు జరిమానాలు వేస్తున్న పోలీస్ శాఖకు అత్యంత ప్రమాదకరంగా ఉన్న రోడ్లను పక్కాగా వేయడానికి ఎందుకు వెనుకాడుతున్నాయో చెప్పాలన్నారు. ప్రమాదకరంగా ఉన్న రోడ్లను పక్కాగా వేయాలని, ప్యాచీలు వద్దు మహాప్రభో పక్కా రోడ్లను వేయండి ఆటోలకు ఫోటోలు తీసిస్తున్న ఇ-చలానాలను, జరిమానాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాని, నాగభూషణం, రావి కృష్ణ, కె.గోవిందు, జి.కిషోర్, డి.కొండల రెడ్డి, బి.సతీష్, ఎస్.గోపి, ఎ.సాయికుమార్, కె.సురేష్ కుమార్, కె.అప్పలరాజు, కె.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం సమగ్ర సర్వే జరిపి నష్టపోతున్న రైతుల అందరి పేర్లు వెల్లడి చేయాలి

**సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కిల్లో సురేంద్ర**



అనంతగిరి : అరకు లోయ నియోజకవర్గం, హుకుంపేట మండలం శుక్రవారం హుకుంపేట మండలం కొట్టణపల్లి పంచాయితీ మాసాడా గ్రామంలో జాతీయరహదారి నిర్మాణం లో నష్టపోతున్న రైతుల భూములను పరిశీలించడమైనది.ఈగ్రామంలో 15 మంది రైతులు సాగుభూములు నష్టపోతున్నారు. కానీ ప్రభుత్వం మాత్రము ఇద్దరి రైతుల భూములు మాత్రమే నష్టపోతున్నట్లు తెలిపారు. గ్రామంలోని ఇద్దరి ఇల్లులు,స్కూల్ భవనం,అంగన్ వాడి భవనం కూడా పోతుంది.ప్రభుత్వం సమగ్రంగా సర్వే జరిపి నష్టపోతున్న రైతులందరి పేర్లు వెల్లడి చెయ్యాలి.2013 భూసేకరణ చట్టం ప్రకారం గ్రామసభ ఆమోదంతో భూసేకరణ చెయ్యాలని మరియు రైతులకు న్యాయంచేయలని సీపీఎం రాష్ట్రకమిటి సభ్యుడు కీల్లోసురేంద్ర డిమాండ్ చెయ్యడమైనది. హుకుంపేట మండలం లో భూసేకరణ కోసము నోటిఫికేషన్ ఇచ్చిన గ్రామాలు రైతుల వివరాలు.రంగశీల 11,బలోరడ 5.కొత్తణపల్లి 17.కొంతిలి 15 .మాసాడా 4.ముల్లుమెట 5.పాటిమామిడి 5.పెదగరువు 1.ఉరడ 1.హుకుంపేట 25.బర్మన్గూడ 10 గడుగుపల్లి 1 రైతులు భూములు సేకరణ చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.రోడ్ ఇరువైపుల అనేకమంది పేర్లు లేవు సమగ్రంగా సర్వే చేసి ఆయా రోడ్ వస్తున్న ప్రాంతంలో భూములు,చెట్లు,ఇల్లులు,స్కూల్స్, కొట్టులు ఎన్ని నష్టపోతోంది ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేయడమైనది. ఈ కార్యక్రమంలో గిరిజనసంగం మండల ఉపాధ్యక్షుడు టి.కృష్ణారావు మాసాడా గ్రామ రైతులు.జి.డొంబు.కె.డొంబు తదితరులు పాల్గొన్నారు.

# చోడవరం కోటవీధిలో ఘనంగా పోతురాజుబాబు పండుగ



- పోతురాజుబాబు ఆలయం వద్ద పూజలు చేస్తున్న స్థానిక టీడీపీ నాయకులు ముడుసు గోవింద తదితరులు



- పోతురాజుబాబు ఆలయం వద్ద అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

చోడవరం : చోడవరం పట్టణంలోని కోటవీధి గండి కోలనీలో గల పోతురాజుబాబు పండుగను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పండుగ సందర్భంగా పోతురాజుబాబు ఆలయాన్ని పూలతో అలంకరించారు. అనంతరం స్థానికులు, పరిసర ప్రాంత ప్రజలు ఊరేగింపుగా పోతురాజుబాబు గుడికి చేరుకుని విశేష పూజలు నిర్వహించారు. అంతకు ముందు స్థానిక మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. మధ్యాహ్నం భారీ అన్నదానం నిర్వహించారు. సాయంత్రం ఉత్సవంలో కోళాటాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి సోమునాయుడు, ముడుసు గోవింద, గండి మూర్తి, గండి సన్నిబాబు, చీపురుపల్లి చిరంజీవి, రవి, గండి ఈశ్వరరావు, బొబ్బిలి ఈశ్వరరావు,తాతాజీ, కర్రిబాబూరావు, ఈశ్వరరావు, కొండలరావు, గండి శంకర్‌రావు, శ్రీను, గూనూరు నాయుడు, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# భీమిలిలో శివరాత్రి సందర్భంగా శివునికి అభిషేకాలు



భీమునిపట్నం : శివరాత్రి సందర్భంగా స్థానిక చోడేశ్వర భీమామేశ్వర చంద్రశేఖర్ దేవాలయాలు, కృష్ణా కోలనిలో ఉన్న యోగాశ్రమం బీచ్ వద్ద బ్రహ్మ కుమారీస్ ఆధ్వర్యంలో ద్వాదశ లింగాలకు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెల్లవారు జామునుంచే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అయ్యన్న కాలనిలో ఘనంగా శివరాత్రి మహోత్సవాలు

## విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే గణేష్



నర్సీపట్నం : మహాశివరాత్రి పురస్కరించుకొని నర్సీపట్నం మున్సిపాలిటీ 28వ వార్డు అయ్యన్న కాలనీలో నలు గురు జర్నలిస్టుల ఆధ్వర్యంలో నిర్వ హించిన శివరాత్రి వేడు కలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధు లుగా నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసపాత్రుడు హాజరై ముగ్గులు, జల్దీ ఫైవ్, అంతక్షరి పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం భారీ అన్న సంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ మహాశివరాత్రిని పురస్కరించుకుని ఇటువంటి ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పట్టణీకరణ, తిరికలేని ఉద్యోగాయాలు, వ్యాపారాల, ఇతర పనులతో నిమగ్నమై సాంప్రదాయకరమైన పండుగలు చేసుకోలేక పోతున్నారన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో అందరిని ఒక చోటకు చేర్చి పండుగలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు నిర్వహించడం మంచి విశేషమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి, అయ్యన్న కాలనీ పెద్దలు దొండా చిన్న అప్పారావు, చింతల కిషోర్, గంటా అంజి రామ్‌కుమార్, ప్రసాద్, గంటా లలిత, అప్పజి, సంగా గోవింద్, బాబ్జి, గోవింద్, కర్రి శ్రీనివాసరావు, మీసాల సత్యనారాయణ, పెట్ల నానిబాబు, దొండా కమల, మంగమ్మ, చుక్కల లక్ష్మీ, ఈశ్వరి, శ్రీను, లక్ష్మణరావు, అయ్యన్నకాలనీ యూత్ పాల్గొన్నారు.

# మహాశివరాత్రి పూజలలో పాల్గొన్న కె.కె.రాజు



మద్దిలపాలెం : విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధిలో 14వార్డు నక్కావానిపాలెం శివాలయం, 12వార్డు రామకృష్ణ నగర్ శివాలయం, 34వార్డు రామచంద్ర నగర్ శివాలయంకు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు వెళ్ళి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో 34వార్డు అధ్యక్షులు పైడి రమణ, గుడ్ల భాస్కర్ రెడ్డి, గుడ్ల అశోక్ రెడ్డి, కొణతాల రేవాతిరావు, గంద్రేటి రవిబాబు, హరిపట్నాయక్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.



అధీప్‌రాజ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నగర వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకురాలు గండి జ్యోతి





మహాశివరాత్రి శుభ సందర్భంగా శుక్రవారం వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ పద్మజ దంపతులు 7వవార్డు పరిధిలో గల అప్పుగర్ వద్ద శ్రీశ్రీశ్రీ వైశాకేస్వర స్వామి వారి పూజలో పాల్గొన్నారు. స్థానిక 10వ వార్డు పరిధిలో ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర వీరబాబు పండుగ సందర్భంగా అన్నసమారాధనలో వైసీపీ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు.

3వవార్డు పరిధిలో గల హనుమంతువాక దరిలో గల శ్రీశ్రీశ్రీ విజయదుర్గా దేవి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం మహిళలుచే లక్ష కుంకుమార్చన కార్యక్రమంలో వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. అమ్మవారి దర్శనం అనంతరం తీర్థ ప్రసాధములు స్వీకరించారు. అమ్మవారి పూజలో పాల్గొన్న భక్తులకు అన్న సమారాధన ను వంశీకృష్ణ చేతులమీదుగా ప్రారంభించారు.

పెందుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అధీప్‌రాజ్ జన్మదిన వేడుకలులో పాల్గొని గజమాల వేసి శుభాకాంక్షలు తెలిపారు.



# వనదుర్గ ఆలయంలో ఘనంగా చండీ హోమం



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై కొలువైయున్న వనదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం చండీ హోమము ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గం.లకు పండితులు విఘ్నేశ్వర పూజ,పుణ్యాహ వచనం,అమ్మవారికి మూల,మంత్ర జపములు,సప్తపతి పారాయణములు నిర్వహి ంచారు.11 గం.లకు పూర్ణహుతి గావించారు.పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు ఇంద్రగంటి. నరసింహమూర్తి ఆద్వర్యంలో కొంపెల్ల.మూర్తి,కూచిబొట్ల.ప్రసాద్, దేవులపల్లి.ప్రసాద్,ముత్య.వెంకట్రావు మరియు వేదపండితులు,అర్చకులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు,ఆలయ సిబ్బంది, భక్తులు,గ్రామస్థులు పాల్గొన్నారు.వేద పండితుల వేద ఆశీర్వాదములు అనంతరం భక్తులకు తీర్ధ,ప్రసాదములు అందజేశారు.

# పౌరసత్వ సవరణ చట్టంతో అందరికి నష్టం



అచ్యుతాపురం : పౌరసత్వ సవరణ చట్టం వలన నష్టపోయేది ముస్లింలు , క్రిస్టియన్లే కాదని భారతీయులందరికి తీవ్ర నష్టం జరుగుతుందని సిఐటియు జిల్లా కార్యదర్శి రొంగలి రాము అన్నారు.

శుక్రవారం స్థానిక ఆశ్రమ పాఠశాలలో సిఏఏ , ఎన్ఆర్ సి , ఎన్ పి ఆర్ ల మతపరమైన పౌరసత్వ చట్టాలను వ్యతిరేకించాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు . ఉపాధ్యాయుడు వెంకటప్పారావు (డిటిఎఫ్) అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీ లక్ష్మి , జెవివి నాయకులు రామకుమార్ , ముస్లిం మతపెద్దలు మహమ్మద్ జాన్ బాబ్జి , సిఐటియు నాయకులు కూండ్రపు సోమునాయుడు ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి తదితరులు పాల్గొన్నారు .

# ఒక రోజులోనే డెత్ క్లెయిమ్ పరిష్కారం

విశాఖపట్నం: ఖాతాదారుని సేవల్లో భాగంగా క్లెయిమ్ ఫర్ ష్యూర్ పేరిట డెత్ క్లెయిమ్ ను ఒక్కరోజులో పరిష్కరిస్తున్నట్టు ఐసిఐసిఐ ప్రూడెన్షియల్ లైఫ్ ఇన్స్యూరెన్స్ డిప్యూటీ మేనేజింగ్ డైక్టర్ పునీత్ నంద వెల్లడించారు. గురువారం విశాఖ పౌరగ్రంథాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యక్తిలేని లోటు తెలియకుండా వారి కుటుంబానికి ఆర్థిక భద్రత అందిస్తామన్నారు. సాంకేతిక అభివద్ధి వల్ల సత్వర పద్దతిలో డెత్ క్లెయిమ్ లు అందిస్తున్నామని తెలిపారు.

మూడేళ్లు అమల్లో ఉన్న పాలసీలకు, పాలసీ క్లెయిమ్ మొత్తం రూ.1.5 కోట్లు దాటకుండా ఉంటే, తగిన ఆధారాలతో తనిఖీలు లేకుండా డెత్ క్లెయిమ్ మొత్తం కుటుంబానికి ఇస్తామని వివరించారు.

పలువురు ఖాతాదారులు పాల్గొని వారి సమస్యలు నివత్తి చేసుకున్నారు.

# ప్రత్యేక ఆకర్షణగా స్పటిక లింగాకారం

## తరలివచ్చిన అశేష భక్తవాహిని




అమలాపురం: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం శైవక్షేత్రాలకు భక్తజనం పోటెత్తారు. శివనామస్మరణతో ఆలయాలు మారుమోగాయి. ఈ సందర్బంగా విశేష పూజాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమలాపురం ఎర్రవంతెన సమీపంలోని వేంచేసియున్న శ్రీశ్రీ ఇష్టకామేశ్వరీ సమేత సుందరేశ్వరస్వామి వారి ఆలయంలో ఏర్పాటు చేసిన స్పటిక లింగాకారం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్పటిక లింగానికి పేరుగాంచిన చెన్నై లో ఉన్న రామేశ్వరం తర్వాత తూర్పుగోదావరి జిల్లా అమలాపురం ఎర్ర వంతెన వద్ద వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ ఇష్టకామేశ్వరి సమేత సుందరేశ్వర స్వామి దేవస్థానం లో మహాశివరాత్రి సందర్భంగా దేవాలయాన్ని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. సుందరేశ్వర స్వామి వనదుర్గ అమ్మవారిని దర్శించుకున్న భక్తులు తమ తమ మొక్కులు చెల్లించుకున్నారు. కోరిన కోర్కెలు తీర్చే స్వామివారిని ప్రసిద్ధిగాంచిన శ్రీ సుందరేశ్వరస్వామివారిని మహాశివరాత్రి రోజున దర్శించుకోవడం మహాభాగ్యమని భక్తులు పేర్కొంటున్నారు. ఈ సందర్బంగా ఆలయం వద్ద ధనలక్ష్మి పాశుపత అభిషేకం, జాతక రీత్యా నవగ్రహ కాల సర్పదోషాలు నివారణ, నవగ్రహ పాశుపత అభిషేకం, మధ్యాహ్నం సంపూర్ణ ఆయుర్చాయ కొరకు అఘోర పాశుపతం జరిగింది. రాత్రి లింగోద్భవ సమయం వకు స్పటిక లింగానికి, సామ్రాజ్య పట్టాభిషేక మహా మంత్రాలతో కుభేర పాశుపత మహా మంత్రాలతో అన్నాభిషేకాలు వైభవోపేతంగా జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అర్చకులు కాలార్ది వరప్రసాద్ శాస్త్రి బ్రహ్మత్వంలో పూజాభిషేకాలు జరిగాయి. ప్రముఖ న్యాయవాది నల్లా రవి, చిక్కం బాలాజీతో పాటు పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిక

అమలాపురం: తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్పార్టీలో చేరారు. శు క్రవారం పట్టణంలోని తొమ్మిదో వార్డుకు చెందిన పలువురు టిడిపి నుంచి వైసీపీలో చేరారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి పినిపే విశ్వరూప్ సమక్షంలో చింతా వెంకటేశ్వరరావుతో పాటు 20మంది వైసీపీలో చేరగా, వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల విజయానికి శాయశక్తులా కృషి చేయాలని సూచించారు. పార్టీలో కష్టపడిపనిచేసేవారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్పార్టీ అమలాపురం పట్టణ అధ్యక్షులు మట్టపర్తి నాగేంద్ర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు కుడుపూడి సూర్యనారాయణ, చెల్లుబోయిన శ్రీనివాసరావు, మద్దింశెట్టి ప్రసాద్, కొల్లాటి దుర్గాభాయ్, ఇలకోటి రాంబాబు, కలగట ఏసు, పినిపే శ్రీను, నాగారపు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో భక్తుల కిటకిట



గాజువాక: పారిశ్రామిక ప్రాంతంలో మహాశివరాత్రి సందర్భంగా దేవాలయాలు శుక్రవారం కిటకిటలాడాయి ఇందులో భాగంగా శతాబ్దాల తరబడి వెలిసిన అప్పికొండ శ్రీ శ్రీ శ్రీ సోమేశ్వర స్వామి ఆలయంలో వేకువజాము నుండే భక్తులు బార్లు తీశారు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లను చేశారు ఈ పూజా కార్యక్రమంలో గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, పెందుర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, తైనాల విజయ్ కుమార్, రవాణా శాఖ డి టి సి వెంకటేశ్వరరావు గాజువాక డి సి పి, ఏసీపీ, తదితర అధికారులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, గాజువాక జోనల్ కమిషనర్ బి శ్రీధర్ తదితరులు స్వామివారి పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అలాగే గాజువాక వుడా డబల్ రోడ్డు లో తెలిసిన శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు పూజ్యం బంగారి శర్మ, పూజ్యం విష్ణుశర్మ, పూజ్యం అయ్యప్ప శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు అభిషేకాలతో పాటు, రుద్రాభిషేకం చేశారు అనంతరం స్వామివారికి 20 20 లీటర్ల తో పాలతో భక్తులచే స్వయంగా పాలాభిషేకం చేసుకునేలా ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు విష్ణు శర్మ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ప్రతి ఏటా ఏ సంవత్సరానికి అన్ని థియేటర్లో పాలతో స్వామివారికి అభిషేకం చేస్తున్నట్లు వెల్లడించారు అలాగే స్వామివారికి పెద్ద ఎత్తున అన్నాభిషేకం అనంతరం భక్తులకు అన్న సమారాధన ఏర్పాటు చేసినట్లు సూచించారు పెద్ద సంఖ్యలో విచ్చేసిన భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక సదుపాయాలు ఏర్పాటు చేశామని అలాగే తీర్థ ప్రసాదాలు ఏర్పాటు చేశామని చెప్పారు ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త దిండి అప్పారావు, కమిటీ సభ్యులు తిరుపతి రావు, పిల్ల రామకృష్ణ, భాస్కర్ రావు, తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కూర్మం పాలెంలో శివునికి ప్రత్యేక అభిషేకం ......కూర్మం పాలెం లో ఉమామహేశ్వర స్వామివారికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు ప్రత్యేక ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు పెద్ద సంఖ్యలో విచ్చేసిన భక్తులకు ఆయన చేతుల మీదుగా ప్రసాద వితరణ చేశారు

స్టీల్ ప్లాంట్ లో ప్రత్యేక పూజలు.. స్టీల్ ప్లాంట్ పరిసర ప్రాంత ప్రజలు మహాశివరాత్రి సందర్భంగా ఆలయాలు కిటకిటలాడాయి ఉమా రామలింగేశ్వర ఆలయంలో ప్రధాన అర్చకుల చే స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు

అగనంపూడి లో శ్రీ శ్రీ శ్రీ మహేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు అగనంపూడి పరిసర ప్రాంత ప్రజలు శ్రీ శ్రీ శ్రీ ఉమా రామలింగేశ్వర ఆలయంలో వేకువజాము నుండే స్వామివారికి కేక అభిషేకాలు చేశారు ఈ కార్యక్రమంలో ఏ డి సి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ వైయస్సార్ పార్టీ నాయకులు కొయ్య ప్రసాద్రెడ్డి, పూర్ణానంద శర్మ, సీనియర్ తెలుగుదేశం నాయకులు బలిరెడ్డి నాగేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. పెదగంట్యాడ మహాశివరాత్రి సంబరాలు.. జీవీఎంసీ 52 వ వార్డు పెదగంట్యాడ, నడుపూరు, సిద్దేశ్వరం, పరిసర ప్రాంత భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు

దువ్వాడ లో శ్రీ కాశీ విశ్వేశ్వరుడు కి చేయక పూజలు ..... దువ్వాడ రాజీవ్ నగర్ వడ్లపూడి పరిసర ప్రాంత ప్రజలు మహాశివరాత్రి సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలతో కనువిప్పు చేశారు ఈ పూజా కార్యక్రమానికి వైయస్సార్ సిపి నాయకులు దామా సుబ్బారావు ప్రత్యేక పూజలు పాల్గొన్నారు అనంతరం ఆయన చేతుల మీదుగా భక్తులకు ప్రసాదాలు పంచిపెట్టారు.

శ్రీ కాశీ విశాలాక్షి సమిత విశ్వేశ్వర ఆలయం లో ప్రత్యేక అభిషేకాలు,,,, పాత గాజువాక, శ్రామిక నగర్, చైతన్య నగర్, చిన్న గంట్యాడ. డ్రైవర్స్ కాలనీ, పరిసర ప్రాంత ప్రజలు వేకువజాము నుండే స్వామివారికి విశేష పూజలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు రేఖపల్లి మురళి మురళి కృష్ణ శర్మ మాట్లాడుతూ మహా శివరాత్రి పర్వదినాన పరిసర ప్రాంత ప్రజలకు శ్రీ కాశీ విశాలాక్షి సమేత పెసర ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు తోపాటు. బిల్వ అర్చన. రుద్రాభిషేకం మొదలైనటువంటి పూజలు నిర్వహించినట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త. బజాజ్ అశోక్ దంపతులు, వైయస్సార్ సిపి నాయకులు రాజన్న రామారావు, స్టాలిన్. నర్సింగరావు, కృష్ణవేణి, లక్ష్మి తదితర ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని భక్తులకు తీర్థప్రసదాలను వితరణ చేశారు.

# అన్నవరం దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యునిగా చాగంటి

## ప్రముఖులు,చిన్న పత్రికల సంఘం అభినందనలు



కాకినాడ : ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీరమా సహిత వీరవెంకట సత్యనారాయణ పాలక మండలి సభ్యునిగా చాంగంటి సూర్యనారాయణ( సూరిబాబు)ను నియమిస్తూ శుక్రవారం రాష్ట ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.కాకినాడ గ్రామీణ నియోజకవర్గం కరప గ్రామానికి చెందిన చాగంటి జూరిబాబు ఆధ్యాత్మిక వేత్తగా, తూర్పుగోదావరిజిల్లా శంకర సేన అధ్యక్షునిగా జిల్లా వాసులకు సుపరిచితులు. అదేవిధంగా విశాఖ శ్రీశారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామితో పాటు ఉత్తర పీఠాధిపతి శ్రీశ్రీశ్రీస్వాత్మానందేంద్ర సరస్వతి మహాస్వామికి సూరిబాబు అనుంగు విష్యులు 2019 లో రాష్ట్రంలో జరిగిన సాధారణ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ పార్టీ ,విజయానికి,కాకినాడ రూరల్ వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్ధి కురసాల కన్నబాబు గెలుపుకు తనవంతు పాత్ర పోషించారు.ప్రభుత్వం ఆధ్మాత్మిక వేత్త అయిన చాంగంటి సూరిబాబును ట్రస్టు బోర్డు సభ్యునిగా నియమించింది.ఈయనతో పాటు మరో15 మందితో కూడిన ట్రస్టు బోర్డు ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా చాగంటి సూరిబాబు మాట్లాడుతూ ప్రభుత్వం తనపై ఉంచిన భాద్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తూ అన్నవరం శ్రీసత్యదేవ స్థానం పేరును మరింత దశదిశల వ్యాప్తి చేస్తానన్నారు.భక్తులకు దేవాలయంలో పనిచేసే సిబ్బందికి అర్చకులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగ కుండా తన వంతు కృషి చేస్తానని తెలిపారు.సూరిబాబు నియామకం పట్ల జిల్లాలో పలువురు ప్రముఖులు,కాకినాడ చిన్న మద్యతరహా దినపత్రికల సంఘం అభినందనలు తెలిపారు.

# 23న కలెక్టరేట్ వద్ద నిరసన



కాకినాడ : ఉద్యోగ, పదోన్నతులలో రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఈనెల23న జరిగే భారత బంద్లో భాగంగా అదేరోజు ఉదయం 10 గంటలకు కాకినాడ కలెక్టరేట్ వద్ద నిరశనలు తెలియజేయడం జరుగుతందని పరిరక్షణ పోరాట సమాఖ్య కో-కన్వీనర్ ,జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ సభ్యులు నక్కా చిట్టిబాబు వెల్లడించారు.

ఈమేరకు శుక్రవారం స్థానిక ఆర్అండ్బి అతిధిగృహంలో గోడ పత్రిక విడుదల చేసారు.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ పదోన్నతులలో రిజర్వేషన్లు అమలు ఆయా రాష్ట్రాల ప్రభుత్వాల ఇష్టమంటూ ఇటీవల సుప్రీం కోర్టు వెలువరించిన తీర్పు ఆందోళన కలిగిస్తుందన్నారు.డా. బిఆర్. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన రిజర్వేషన్న్లు కాపాడుకోవల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.రాజకీయ పార్టీలు,మతాలు ,వర్గాలకు అతీతంగా అందరూ కలసి రావాలని కోరారు.ఈ సమావేశంలో రిజర్వేషన్ల పరిరక్షణ సమాఖ్య అధ్యక్షుడు బిహెచ్.రుష్యేంద్రుడు, కో-కన్వీనర్ నక్కా రమేష్,ఎస్వి.శేఖర్ ఎస్-16 కార్యదర్శిబహుజన ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ మద్దా కృష్ణమూర్తి,దళిత ప్రజా చైతన్య వేదిక అధ్యక్షుడు బాతు ప్రకాశరావు, దోనం నీలకంఠం,దళిత సత్తా అధ్యక్షుడు బచ్చల కామేశ్వరరావు,బాంసెఫ్ అధ్యక్షుడు కింగ్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు ప్రణాళిక గూర్చి కాకినాడలో విస్తృత ప్రచారం

## ప్రముఖులను కలిసిన సిపిఎం నాయకులు



కాకినాడ : రెడ్ బుక్ డే సందర్భంగా శుక్రవారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో కాకినాడలో కమ్యూనిస్టు ప్రణాళిక గూర్చి విస్తృత ప్రచారం చేయడం జరిగింది.దీనిలో బాగంగా కాకినాడ నగరంలో ఉన్న ప్రముఖులను కలిసి కమ్యూనిస్టు ప్రణాళికను వారి చేత కొనుగోలు చేయించడం జరిగింది. మాజీమంత్రి వర్యులు ముత్తా గోపాలకృష్ణ, జనసేన నాయకులు ముత్తా శశిధర్, సత్యా స్కాన్ అధినేత డాక్టర్ కాదా వెంకట రమణ, ఆలిండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ధర్మారెడ్డి కలిసి కమ్యూనిస్టు ప్రణాళిక వెలువడి నేటికీ 172 సంవత్సరాలయిందని, అన్ని సాహిత్య భాషల్లోను ఈ పుస్తకం వెలుగు చూసిందని పేర్కొన్నారు. సమకాలీన రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక సమస్యలకు శాస్త్రీయమైన పరిష్కారాన్ని చెప్పిన పుస్తకం కమ్యూనిస్టు ప్రణాళిక అని, ప్రపంచ చరిత్ర గతిని మార్చిన ఈ పుస్తకంను అందరూ తప్పనిసరిగా చదవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సిహెచ్. అజయ్ కుమార్ ,మోర్త రాజశేఖర్, కె.వీరబాబు, జుత్తుక శ్రీనివాస్ పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన శైవక్షేత్రాలు



అమలాపురం: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని అమలాపురంలో శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. శుక్రవారం వేకువజాము నుంచి శివాలయాలు భక్తులు బారులు తీరారు. పట్టణం సినిమారోడ్లోని శ్రీ సిద్దేశ్వరస్వామివారి ఆలయం, గోఖలే సెంటర్లోని శివాలయం, ఎర్రవంతెన వద్ద ఇష్టకామేశ్వరీ సమేత సుందరేశ్వరస్వామివారి ఆలయం, శ్రీ చెన్నమల్లేశ్వరస్వామివారి ఆలయం, శ్రీ చెన్నకేశవస్వామివారి ఆలయాలు తదితర ప్రాంతాలలోని ఆలయాలు భక్తులు విశేష పూజలు నిర్వహించారు. ఎర్రవంతెన వద్ద సుందరేశ్వరస్వామివారి ఆలయంలో స్వామివారికి అభిషేకాలు, ధనలక్ష్మి పాశుపత అభిషేకం, జాతక రీత్యా నవగ్రహ కాల సర్పదోషాలు నివారణ, నవగ్రహ పాశుపత అభిషేకం, మధ్యాహ్నం సంపూర్ణ ఆయుర్చాయ కొరకు అఘోర పాశుపత హెూమాలు వైభవోపేతంగా జరిగాయి. రాత్రి లింగోద్భవ సమయం వరకు స్పటిక లింగానికి, సామ్రాజ్య పట్టాభిషేక మహా మంత్రములతో కుభేర పాశుపత మహా మంత్రాలతో అన్నాభిషేకాలు చేసారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

అలాగే సినిమారోడ్లోని శ్రీ సిద్దేశ్వరస్వామివారి ఆలయం వద్ద విశేష అభిషేకాలు, సాయంత్రం అఖండ దీపారాధన కార్యక్రమం జరిగింది. అనంతరం మిరిమిడ్లుగొల్పే విధంగా భారీ బాణాసంచా కాల్పులు చేసారు. మావూరి నరసింహారావు, కాశిన బసవేశ్వరరావు, అంకం నాగేశ్వరరావు, బిళ్ల రవి, బిళ్ల అమృతరావు, కాశిన రాజేంద్ర, అంకం బుజ్జి, ఆశపు భార్గవ్ తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## పాక్ జిందాబాద్..

# యువతిపై దేశద్రోహం కేసు

హైదరాబాద్: బెంగుళూరులో పాకిస్థాన్ జిందాబాద్ అని నినాదాలు చేసిన ఓ యువతిపై దేశద్రోహం కేసు నమోదు చేశారు. పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా జరిగిన ప్రదర్శనలో ఆమె ఆ నినాదాలు చేసింది. ఆ సభలో ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ కూడా ఉన్నారు. అయితే ఆ మహిళ చేసిన నినాదాలకు తమకు సంబంధం లేదని ఎంపీ ఇప్పటికే క్లారిటీ ఇచ్చారు. అమూల్య అనే యువతి పాకిస్థాన్ జిందాబాద్ అంటూ నిరసన ప్రదర్శనలో అరిచింది. ఓవైసీతో పాటు మరో వ్యక్తి కూడా అప్పుడే ఆమెను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఆమె వద్ద నుంచి మైక్రోఫోన్ కూడా లాక్కున్నారు. సెడిషన్ సెక్షన్ 124ఏ, 153ఏ, బీల ప్రకారం ఆ యువతిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# హజ్మీర్ చాదర్‌ను దర్శించుకున్న కె.కె.రాజు



కంచరపాలెం: జీవీఎంసీ 40వ వార్డు పరిధి జాకీర్ హుస్సేన్ నగర్ మజీద్ -అల్ - ఖాదిర్ ఆధ్వర్యంలో హజ్రత్ ఖాజా గరీబ్ నవాజ్ షరీఫ్ చాదర్ చందనోత్సవ వేడుకలు శుక్రవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా వేకువ జామున ముస్లింలు ఖురాన్ పఠించారు. అనంతరం మధ్యాహ్నం ప్రత్యేక నమాజు ఆచరించి సాయంత్రం మర్రిపాలెం తదితర ప్రాంతాల్లో చిన్నారులు నాతే కలములు ఆలపిస్తూ చందన ర్యాలీ నిర్వహించి రాత్రి మస్జిద్ ప్రాంగణంలో ఫాతేహా నిర్వహిస్తామని కమిటి సభ్యులు తెలియజేశారు. ఈమేరకు మార్చి 2వ తేదీన హజ్మీర్ దర్గా షరీఫ్ వద్ద నిర్వహించనున్న హజ్రత్ ఖాజా గరీబ్ నవాజ్ జన్మదిన వేడుకలలో పాల్గొని హజ్రత్ మజార్ షరీఫ్ వద్ద చాదర్ ( పవిత్ర వస్త్రం ) సమర్పిస్తామని కమిటి ఉపాధ్యక్షుడు మహమ్మద్ సర్వర్ తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ ఉత్తర నియోజకవర్గం సమన్వయ కర్త కెకె రాజు పాల్గొని హజ్మీర్ చాదర్‌ను దర్శించుకున్నారు. ముస్లిం సోదరులు ఎంతో నిష్ఠతో చేసిన ఉర్స్ వేడుకలకు తనను ఆహ్వానించడంపై ఆనందం వ్యక్తం చేసారు. కోలని పరంగా ఎటువంటి సమస్యలు వున్న నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సమస్య పరిష్కార దిశగా చర్యలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో ప్రచార కమిటి అద్యక్షుడు బర్కత్ అలీ, వార్డు అద్యక్షుడు గజ్జు వెంకటరెడ్డి, షెక్, బాబ్జి, నెట్టిమి ఉదయ్ బాస్కర్, అనిల్ మస్జిద్ కమిటి అధ్యక్షులు మున్న, కార్యదర్శి వలి, సహాయక కార్యదర్శి నూరి, బాబ్జి పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

## శివాలయంలో నందీశ్వరునికి ప్రత్యేక వెండి తొడుగు



మురళీనగర్: గ్రేటర్ విశాఖ 39వ వార్డు మురళి నగర్‌లో వెలిసిన శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి పూజ మహోత్సవ కార్యక్రమాలు విశేష భక్తజనం మధ్యన జరిగాయి. మహాశివరాత్రి సందర్భంగా శివాలయంలో దాతలు ఇచ్చిన 11 కేజీలు వెండితో వెండి తొడుగు నందీశ్వరుడుకి తొడిగి శివరాత్రితో ప్రత్యేక పూజ ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు, ఆలయ ప్రధాన కార్యదర్శి సనపల వర్రప్రసాద్ తదితరులు అందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఎం. భానుమూర్తి ముందు నందీశ్వరునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు.

అనంతరం వెండితో కూడుకున్న నందీశ్వర స్వామిని భక్తులు దర్శనార్థం ఏర్పాట్లు చేశారు.

# ఉత్కంఠ పోరులో భారత్ ఘన విజయం


- డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాను
- మట్టికరిపించిన భారత మహిళల జట్టు
- మెగా టోర్నీలో బోణీ



సిడ్నీ : మహిళల టీ- 20 ప్రపంచకప్ ఆరంభ పోరులో భారత అమ్మాయిలు అదరగొట్టారు. డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాను మట్టికరిపించిన భారత మహిళల జట్టు మెగా టోర్నీలో బోణీ కొట్టింది. మహిళల టీ-20 వరల్డ్‌కప్ తొలి మ్యాచ్(గ్రూప్-ఏ)లో ఆస్ట్రేలియాపై భారత్ 17 పరుగుల తేడాతో గెలుపొందింది. పూనమ్ యాదవ్(4/19), శిఖా పాండే(3/14) సంచలన ప్రదర్శన చేసి భారత్‌కు విజయాన్నందించారు. బలమైన బ్యాటింగ్ లైనప్ కలిగిన ఆసీస్‌ను టీమ్‌ఇండియా బౌలర్లు బోల్తా కొట్టించారు. స్వల్ప లక్ష్యాన్ని కాపాడుకోవడంలో విజయం సాధించారు. కట్టుదిట్టమైన బౌలింగ్‌తో వరుస విరామాల్లో వికెట్లు తీసి ఆతిథ్య జట్టును కుప్పకూల్చారు. ఛేదనలో ఆస్ట్రేలియా 19.5 ఓవర్లలో 115 పరుగులకే చేతులెత్తేసింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును పూనమ్ అందుకుంది.

భారత్ నిర్దేశించిన 133 పరుగుల లక్ష్య ఛేదనకు దిగిన ఆసీస్‌కు మంచి శుభారంభం లభించింది. ఓపెనర్ అలీసా హీలీ (51: 35బంతుల్లో 6ఫోర్లు, సిక్స్) మెరుపు అర్ధశతకంతో విజృంభించడంతో కంగారూలు అలవోకగా గెలుస్తారని అంతా అనుకున్నారు. ఐతే పూనమ్, శిఖా అనూహ్యంగా చెలరేగిపోవడంతో మిగతా బ్యాట్స్‌వుమెన్ వరుసగా పెవిలియన్ బాట పట్టారు. ఒకానొక దశలో 55 2తో పటిష్ఠంగా ఉన్న ఆసీస్‌ను పూనమ్ యాదవ్ భారీ దెబ్బకొట్టింది. టాప్ బ్యాట్స్‌మెన్‌ను ఔట్ చేయడంతో మ్యాచ్ భారత్ చేతుల్లోకి వచ్చేసింది. ఆఖరివరకు ఉత్కంఠగా సాగినప్పటికీ భారత బౌలర్లు పట్టువదలకుండా పోరాడటంతో ఆసీస్ మరో బంతి మిగిలుండగానే ఆలౌటైంది. వికెట్ల వెనకాల భారత వికెట్ కీపర్ తానియా భాటియా కళ్లుచెదిరే స్టంపింగ్స్ అలరించింది. రెండు క్యాచ్‌లు.. రెండు స్టంపింగ్స్ చేసి భారత్ విజయంలో కీలక పాత్రపోషించింది.

## ఈఎస్‌ఐలో అవినీతిపై విచారణ జరుపుతాం



శ్రీకాకుళం: ఈఎస్‌ఐలో మందులు, వైద్య పరికరాల కొనుగోలులో భారీ కుంభకోణానికి తెర లేపిన కార్మిక శాఖ మాజీ మంత్రి, టీడీపీ నాయకుడు అచ్చెన్నాయుడుపై పూర్తిస్థాయి విచారణ జరిపి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని మంత్రి ధర్మాన కృష్ణదాస్ చెప్పారు. తాను ఏ తప్పూ చేయలేదని చెబుతున్న అచ్చెన్నాయుడు తన వారికి నామినేషన్ పద్ధతిపై కాంట్రాక్టు కట్టబెట్టాలంటూ సిఫార్సు లేఖలు ఎందుకు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటన విడుదల చేస్తూ రూ. 5 లక్షలకు పైబడి ఏవి కొనాలన్నా టెండర్లు పిలవాలనే సంగతిని పక్కన పెట్టి నచ్చిన వారికి ఏకపక్షంగా పనులు అప్పగించి రూ.900 కోట్ల పైచిలుకు ప్రజాధనాన్ని టీడీపీ హయాంలో దోచుకున్నారని మండిపడ్డారు. విజిలెన్స్ అధికారుల తనిఖీలో ఈ స్కాం బట్టబయలైందని, అర్హతలు లేని ఏజెన్సీల నుంచి మందులు కొనుగోలు చేసి ప్రభుత్వ సొమ్మును కాజేశారని స్పష్టమైందని వివరించారు. రివర్స్ టెండరింగ్ ద్వారా తమ ప్రభుత్వం ప్రజా ధనాన్ని ఆదా చేస్తుంటే, ఇదే అచ్చెన్ నాయుడు ఎద్దేవా చేశారని గుర్తు చేశారు.

టెలీ హెల్త్ సర్వీసుల పేరుతో ఆర్డర్స్ ఇవ్వడంలో అచ్చెన్నాయుడు ఒత్తిడి తెచ్చి భారీగా లబ్ధి పొందారని, అందుకే ఆయనే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఈఎస్‌ఐలో గత ఆరేళ్లలో లేని కంపెనీల నుంచి నకిలీ కొటేషన్లు తీసుకుని ఆర్డర్లు ఇచ్చినట్టు అధికారులు గుర్తించారని మాజీ మంత్రికి, అతనికి సహకరించిన వారిపై కూడా చర్యలు ఉంటాయని, వారు తిన్నదంతా కక్కిస్తామని కృష్ణదాస్ పేర్కొన్నారు. టీడీపీ హయాంలో ఇష్టానుసారం నిధులు కొల్లగొట్టినట్లు ఈ ఘటనతో మరోసారి రుజువైందని చెప్పారు.

## భక్తులతో కిటకిటలాడిన శివాలయం



యానాం : మహాశివరాత్రిని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక శివాలయంలో శ్రీరాజరాజరాజేశ్వరునికి భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. శివాలయం భక్తులతో కిటకిటలాడింది .ఈ సందర్భంగా తెల్లవారుజాము నుండి భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి పోటీపడి శివ పూజలు నిర్వహించారు. గౌతమి గోదావరి దగ్గర భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి భారీ శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు కాపగంటి ఉమాశంకర్ దంపతులు శివ లింగానికి పూజలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేశారు .అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్పీ భక్తవత్సలం ఆదేశాల మేరకు సీఐ శివ గణేష్ ఆధ్వర్యంలో ఎస్ఐలు, ఇతర పోలీసు సిబ్బంది పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# సబ్బవరం ఎమ్మెల్యే అదీప్‌రాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి



సబ్బవరం : మండల కేంద్రంలో ఎమ్మెల్యే అదీప్‌రాజ్ శుక్రవారం ఘనంగా జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా వాలీబాల్, కబడ్డీ పోటీలు జరిగాయి. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. మహాశివరాత్రి, అదీప్‌రాజ్ జన్మదిన వేడుకలు ఒకే రోజు జరగడం గమనార్హం. ఈ జన్మదిన వేడుకలు బీసీ సెల్ అధ్యక్షుడు కొటాన రాము పర్యవేక్షణలో జరిగాయి. జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా మంత్రి అవంతి శ్రీనివాస్, ద్రోణంరాజు శ్రీనివాస్ పాల్గొన్నారు. నాయకులు, కార్యకర్తలు హర్షధ్వానాల మధ్య పరస్పరం కేక్‌ను కట్‌చేసి పంచుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువకుడైన అదీప్ రాజ్ జన్మదిన వేడుకలు సబ్బవరంలో జరపడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

అందరికీ అందుబాటులో ఉండే నాయకునిగా, అందరి మనసులు దోచుకునే వ్యక్తిగా పరిణతి చెందిన నాయకుడు అదీప్ రాజ్ అని కొనియాడి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వనం అచ్చెన్నాయుడు, తుంపాల అప్పారావు, మందల సముద్రం దనిమరెడ్డి శ్రీనివాస్, గొర్లె ఉమామహేశ్వర రావు, వడ్డాది అప్పల రాజు, సబ్బవరపు నారాయణ మూర్తి, సబ్బవరపు ముత్యాల నాయుడు, శరగడం రాము, పల్ల కృష్ణ, పల్ల కోటి, వైసీపీ మహిళా నాయకురాలు బి. పద్మ, సబ్బవరపు సత్యనారాయణ (బుజ్జి) తదితరులు పాల్గొన్నారు.



# కిరణ్ బేడీ పై మంత్రి మల్లాడి ఫైర్



యానం : కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరి వ్యాప్తంగా కిరణ్ బేడి తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజాసంక్షేమానికి, అభివృద్ధికి ఆటంకంగా మారాయి నియంత పాలన చేస్తుందని మండిపడ్డారు ఈ మేరకు పుదుచ్చేరిలోని తన సాంబర్ లో పాత్రికేయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ప్రజా శ్రేయస్సు కోరుకునే పాలన అందించాలని ప్రజాభిప్రా యాలకు అను గుణంగా నిర్ణయాలు ప్రభుత్వాలు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ పుదుచ్చేరి క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాలను కిరణ్ బేడీ అడ్డుకోవడం వల్ల ప్రజా సంక్షేమానికి ఆటంకాలు ఏర్పడుతుందిఅని పేద ప్రజలకు అందించే ఉచిత బియ్యం నిలిపివేయటం దారుణమన్నారు ఇటీవల యానం లో పర్యటించిన కిరణ్బేడి పర్యటన వల్ల యానం ప్రజలకు ఒరిగేదేమీ లేదని పుదుచ్చేరి ప్రజాదరణ మాత్రం వృధాగా ఖర్చు చేయడం జరిగిందన్నారు టిఫిన్ కి 57,000 అధికారులను తీసుకొచ్చి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ప్రజాసంక్షేమాని అనుగుణంగా అధికారులు కానీ ప్రభుత్వాలు కానీ పని చేయాలే తప్ప ఆటంకంగా మారకూడదు అన్నారు పుదుచ్చేరి వ్యాప్తంగా ఉన్న మెడికల్ కాలేజీలో ప్రభుత్వ కోటా సీట్ల విషయంలో కిరణ్ బేడి తీసుకుంటున్న నిర్ణయాల వల్ల అనేక మంది విద్యార్థులు సీట్లను కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని దీనికి కారణం కిరణ్ బేడీ అని ఆందోళన వ్యక్తం చేశారు యానాం ప్రాంతానికి సంబంధించిన ఐలాండ్ నెంబర్ ఫైవ్ భూమిని ఆంధ్రా ప్రాంతానికి చెందిన అధికారులతో మాట్లాడి ఆ రాష్ట్రానికి సపోర్టుగా వ్యవహరించటం ఆయన తప్పు పట్టారు పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ గా వ్యవహరిస్తూ ఆంధ్ర ప్రాంతానికి సపోర్ట్ గా మాట్లాడటం సరికాదని రెండు ప్రాంతాల అధికారులు సమక్షంలో సర్వే నిర్వహించి ఐలాండ్ నెంబర్ ఫైవ్ యానం ప్రాంతాలని చెందినదిగా నిర్ధారించడం జరిగిందని ఆయన అన్నారు.

# హరహర మహాదేవ శంభో శంకర

## రాజ్యసభ సభ్యుడు టి. సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా పూజలు

## హాజరైన సినీ తారలు, భక్తులు .. బీచ్ రోడ్డులో హోరెత్తిన శివనామస్మరణ

విశాఖపట్నం: విశాఖలోని ఆర్‌కే బీచ్ ప్రాంతం శుక్రవారం శివనామ స్మరణతో హోరెత్తిపోయింది. రాజ్యసభ సభ్యుడు టి సుబ్బరామి రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కోటి శివలింగాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏటా జరుగుతున్న తంతే.. అయినా భక్తులు ఈ కార్యక్రమాలకు భారీ ఎత్తున హాజరై పూజల్లో పాల్గొన్నారు. సినీ తారలు మోహన్ బాబు, కవిత, వాణిశ్రీ, శారద, మురళీమోహన్ తదితరులు హాజరై పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మహిళా భక్తులకు టీఎస్సార్ పూజా సామాగ్రితోపాటు శివుడి ప్రసాదం, కాళ హిట్లు అందజేశారు. ఆర్కే బీచ్‌లో శనివారం ఉదయం జరగనున్న జాగరణ స్నానాలకు సంబంధించి జీవీఎంసీ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది. పోలీసులు భారీ ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశారు.











VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com